ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

# SUPHALA AKSHARAM

THURSDAY 06ND NOVEMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 216 COST : 3\- KHAMMAM, TELANGANA

గురువారం 06 నవంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 216 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## బండి సంజయ్ మరో సంచలన నిర్ణయం

- ఉమ్మడి జిల్లాలో ప్రభుత్వ స్కూల్ పిల్లలకు అండ
- టెన్త్ విద్యార్థుల పరీక్ష ఫీజు చెల్లించాలని నిర్ణయం
- ఆయా జిల్లా కలెక్టర్లకు లేఖ ద్వారా వెల్లడి

కరీంనగర్,నవంబర్5 కరీంనగర్ పార్లమెంట్ నియోజ కవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుకునే విద్యార్థులందరికీ

➤ 2వ పేజిలో..

## బీహార్‌లో నేడు తొలిదశ పోలింగ్

- భారీగా ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం
- 18 జిల్లాల్లోని 121 నియోజకవర్గాల్లో తొలిదశ ఓటింగ్
- ఉదయం 7 నుంచి సాయంత్రం6 వరకు పోలింగ్



**పాట్నా, నవంబర్5** (అక్షరం న్యూస్): బిహార్ అసెంబ్లీ ఎన్నికల సమరం కీలక ఘట్టానికి చేరుకుంది. నేటి తొలివడత పోలింగ్‌కు ఇసి పక్కాగా ఏర్పాట్లు చేసింది. ఎన్నికల సిబ్బంది తమ సరంజామాతో కేటాయించిన పోలింగ్ కేంద్రాకు ప్రత్యేక వాహనాల్లో చేరుకున్నారు. రెండు విడతల పోలింగ్‌లో భాగంగా తొలి విడత పోలింగ్ 18 జిల్లాల్లోని 121 నియోజకవర్గాల్లో గురువారం జరుగనుంది. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమై సాయంత్రం 6 గంటలతో ముగుస్తుంది. కొన్ని నక్సల్ ప్రభావిత

➤ మిగతా 2వ పేజిలో..

## కర్నాటక రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి

**మృతులు సంగారెడ్డి జిల్లా వాసులుగా గుర్తింపు**



➤ 2వ పేజిలో..

# కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే మరింతగా అభివృద్ధి

- అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే ఎందుకు నొప్పి
- కాంగ్రెస్ అంటే ముస్లింలు.. ముస్లింలు అంటే కాంగ్రెస్
- మైనర్టీల మద్దతుతోనే తాను కొడంగల్‌లో గెలిచా
- జూబ్లీహిల్స్‌లో మరోమారు సిఎం రేవంత్ ప్రచారం





హైదరాబాద్, నవంబర్5 (అక్షరం న్యూస్) జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే మరిన్ని అభివృద్ధి పనులు చేస్తాం అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రూ.400 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నాం. నాలుగు వేల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తాం అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా షేక్‌పేట్‌లో బుధవారం సాయంత్రం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. భారత రాష్ట్ర సమితి పేరుతో భాజపా ఓట్లు అడుగుతోందని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి విమర్శించారు. హైదరాబాద్‌లో మూసీ రివర్ ఫ్రంట్ ఎందుకు కట్టకూడదో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. అజారుద్దీన్‌కు మంత్రి పదవి

➤ మిగతా 2వ పేజిలో..

# మల్టీప్లెక్సుల్లో మండుతున్న ధరలు

**ఇలా అయితే థియేటర్ల మూత తప్పదు**

**హెచ్చరించిన సుప్రీంకోర్టు**



**న్యూఢిల్లీ,నవంబర్5 :**(అక్షరం న్యూస్)


దేశంలోసింగిల్ స్క్రీన్ థియేటర్లు బాగా తగ్గిపోయాయి. మల్టీప్లెక్స్‌ల హవా నడుస్తోంది. అయితే, టికెట్ రేట్ల దగ్గరినుంచి తినే వస్తువుల వరకు మల్టీప్లెక్స్‌లో ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. మినిమం టికెట్ ధర 200 రూపాయలు పైనే ఉంటోంది. కొన్ని మల్టీప్లెక్స్‌లలో వాటర్ బాటిల్ ధర 100 రూపాయలు.. కాఫీ ధర 700 రూపాయలు ఉంటోంది. సాధారణ, మధ్య తరగతి కుటుంబాలు మల్టీప్లెక్స్‌లకు వెళ్లే పరిస్థితి కనిపించటం లేదు. దీన్ని దృష్టిలో పెట్టుకుని మల్టీప్లెక్స్‌లపై భారత అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. అత్యధిక ధరలు ఇలానే కొనసాగితే సినిమా హాళ్లు మూసుకోవాల్సి వస్తుందని హెచ్చరించింది. మల్టీప్లెక్స్‌లలోని టికెట్ రేట్లు 200 రూపాయల వద్ద ఉండాలని కర్ణాటక ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనిపై మల్టీప్లెక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాతో పాటు మరికొంతమంది హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ప్రభుత్వ నిర్ణయంపై స్టే విధించింది. కానీ.. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్

➤ మిగతా 2వ పేజిలో..

## బ్రేకులు ఫెయిల్ అయి అదుపుతప్పిన బస్సు

**బ్రేకులు ఫెయిల్ అయి విద్యుత్ స్తంభానికి ఢీ**

**ప్రమాదం నుంచి బయటపడ్డ ప్రయాణికులు**



సంగారెడ్డి,నవంబర్5 : (అక్షరం న్యూస్) : రంగారెడ్డి జిల్లా చేవెళ్ల బస్సు ప్రమాదం ఘటన ఎంతటి విషాదాన్ని నింపిందో అందరికీ తెలిసిందే. బస్సును టిప్పర్ లారీ ఢీకొట్టడంతో అందులోని కంకర బస్సులో పడి దాదాపు 19 మంది ప్రయాణికు లు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన మరువక ముందే మరో ప్రమాదం చోటు చేసుకుంది. సంగారెడ్డి జిల్లాలో ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైంది. అయితే ప్రాణాపాయం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే బస్సులోని ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. జాతీయ రహదారి 65 సమీపంలో పటాన్‌చెరు మండలం ముత్తంగి వద్ద ఆర్టీసీ బస్సుకు ప్రమాదం జరిగింది. ముందు ఉన్న కారును తప్పించబోయి

➤ మిగతా 2వ పేజిలో..



## తెలుగు రాష్ట్రాల్లో కార్తీక పౌర్ణమి సందడి

**సముద్రతీరాలు, నదీతీరాల్లో పుణ్యస్నానాలు**

**ఆలయాల్లో శైవరాధన..కార్తీక దీపాల వెలిగింపు**

➤ 2వ పేజిలో..

# బిజెపిలో త్వరలోనే బిఆర్ఎస్ విలీనం

**ఈ రెండు పార్టీలు ఒక్కటే అని రుజువయ్యింది**

**గత పార్లమెంట్ ఎన్నికల్లో వీరి బంధం బట్టబయలు**

**మైనార్టీలకు కాంగ్రెస్ అండగా ఉంటుందన్న సిఎం**

## రేంవత్‌తో భేటీ అయిన క్రైస్తవ సంఘాల నేతలు

హైదరాబాద్,నవంబర్5(అక్షరం న్యూస్)

బీఆర్ఎస్ పార్టీని బీజేపీకి మాజీ సీఎం కేసీఆర్ తాకట్టు పెట్టారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు ఎనిమిది చోట్ల డిపాజిట్ కూడా రాకపోవడానికి కుమ్మక్కు రాజకీయాలే కారణమని విమర్శించారు. బిజెపిలో బిఆర్ఎస్ విలీనం ఎంతోదూరం లేదన్నారు. ఈ మేరకు ఈ రెండు పార్టీలు ఒక్కటే అంటూ బీఆర్ఎస్ బీజేపీ లపై రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధామంత్రి నరేంద్రమోదీకి మద్దతు ఇస్తున్న కేసీఆర్ తెలంగాణకి అత్యంత ప్రమాదకరమని ఆక్షేపించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కారు గుర్తుకు ఓటేస్తే కమలం గుర్తుకు వేసినట్లేనని ఆరోపించారు. జూబ్సీహిల్స్ క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, పాస్టర్స్ సీఎం రేవంత్‌రెడ్డిని బుధవారం కలిశారు. ఈ క్రమంలో సీఎంతో క్రైస్తవ సంఘాల ప్రతినిధులు సమావేశం అయ్యారు. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, పాస్టర్స్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం కోసం పనిచేస్తామని వారు హామీ ఇచ్చారు. అలాగే, తమ సమస్యలను ముఖ్యమంత్రి

➤ మిగతా 2వ పేజిలో..

## విద్యార్థుల కుటుంబాన్ని ఆదుకుంటాం

**ప్రమాద బాధితులతో సిఎంను కలుస్తా**

**పరిహారం చెక్కులు అందచేసిన ఎమ్మెల్యే**

**వికారాబాద్, నవంబర్5** బస్సు ప్రమాదంలో మృతి చెందిన విద్యార్థుల కుటుంబాన్ని ఆదుకుంటామని ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి హామీ ఇచ్చారు. త్వరలోనే బాధితులతో సిఎం రేవంత్‌ను కలిసి చర్చిస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మృతుల కుటుంబాలకు రూ.7 లక్షల చొప్పున మొత్తం రూ. 42 లక్షలు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి, తాండూరు సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ వారి గ్రామాలకు వెళ్లి ఆర్థిక సహాయం అందజేశారు. చేవెళ్ల మండలం మిర్జాపూర్ వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే చెక్కులను అందించారు. యాలాల మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన కురుగుంట లక్ష్మి, బందెప్ప దంపతులు, లక్ష్మీనారాయణ పురం గ్రామానికి చెందిన విద్యార్థిని అఖిలారెడ్డి, పేర్ కంపల్లి గ్రామానికి చెందిన సాయి ప్రియ, నందిని, తనూష ప్రమాదంలో మరణించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. హాజీపూర్ గ్రామానికి చెందిన కురుగుంట బందప్ప, లక్ష్మి దంపతులు అక్కడికక్కడే మరణించారు. వాళ్ల పిల్లలు శివలీల, భవానీ అనాథలు కావడంతో వారికి తన సొంత డబ్బులతో ఇల్లు కట్టిస్తానని, వారి పూర్తి బాధ్యతను ప్రభుత్వమే చూసుకుంటుందన్నారు. త్వరలోనే వారిని సీఎం రేవంత్ రెడ్డి దగ్గరికి తీసుకెళ్తానని చెప్పారు. లక్ష్మీనారాయణపూర్, పేరుకంపల్లిలో మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలను ఆర్థిక సహాయం చేయడంతో పాటు, ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ సుధీర్, ఆర్టీసీ ఆర్ఎం శ్రీలత ఉన్నారు.

# బిజెపిలో త్వరలోనే బిఆర్ఎస్ విలీనం

దృష్టికి తీసుకొచ్చారు. వారి సమస్యలపై సానుకూలంగా సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. వారి సమస్యలని వెంటనే పరిష్కారిస్తానని మాటిచ్చారు. భారత్ జోడో పాదయాత్ర ద్వారా ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ దేశంలోని మైనార్టీలకు ఒక భరోసా ఇచ్చారని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్‌లో మైనార్టీలను మభ్యపెట్టడానికి కుట్ర జరుగుతోందని ఆరోపించారు. జూబ్లీహిల్స్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేసీఆర్ ఒక వైపు ఉన్నారని.. రాహుల్ గాంధీ, తాను మరోవైపు నిలబడ్డామని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి కేసును సీబీఐకి అప్పగించి మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు కేంద్రప్రభుత్వం ఎందుకు స్పందించలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు. కార్ రేస్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు తెలంగాణ గవర్నర్ ఇప్పటి వరకు ఎందుకు అనుమతి ఇవ్వలేదని నిలదీశారు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య రాజకీయ ఒప్పందం లేకపోతే ఎందుకు అనుమతి ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఈ కేసుల విషయంలో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులను ఎందుకు విచారణకు పిలవడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అయ్యే పరిస్థితి ఉందని ఆరోపించారు. గతంలో కవితనే ఈ విషయాన్ని స్పష్టం చేసిందని పేర్కొన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసేందుకు జూబ్లీహిల్స్‌ను ప్రయోగశాలగా చూస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ మంత్రివర్గంలో ఒక్క దళితుడే మంత్రిగా ఉన్నారని గుర్తుచేశారు. తమ మంత్రివర్గంలో నలుగురు దళితులకు అవకాశం కల్పించామని ఉద్ఘాటించారు. అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్‌కి అవకాశం ఇచ్చామని అన్నారు.

అత్యంత నిరుపేదలకు సంక్షేమ కార్యక్రమాలు అందించాలన్నదే తమ ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు. దేశం కోసం సర్వం త్యాగం చేసిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీలని ఈడీ ఆఫీసుకు పిలిచి విచారణ చేశారని సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. క్రైస్తవ సంఘాల ప్రతినిధులతో జరిగిన భేటీకి మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యేలు లక్ష్మీకాంతరావు, శ్రీ గణెళిష్, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్,

తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్, ఏఐసీసీ మైనార్టీ విభాగం ఉపాధ్యక్షుడు అనిల్ థామస్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాల పునర్ వ్యవస్థీకరణ

**మరోమారు కేబినేట్ కమిటీ భేటీ**

**చంద్రబాబుకు తుది నివేదిక అందించే యత్నం**

అమరావతి,నవంబర్5 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్ వ్యవస్థీకరణ పై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఇందులో భాగంగానే మంత్రి అనగాని సత్యప్రసాద్ నేతృత్వంలో సచివాలయంలో జిల్లాల పునర్ వ్యవస్థీకరణపై మంత్రుల బృందం బుధవారం సమావేశమైంది. ఈ భేటీకి మంత్రులు అనగాని సత్యప్రసాద్, నాదెండ్ల మనోహర్, నిమ్మల రామానాయుడు, బీసీ జనార్దన్ రెడ్డి, వంగలపూడి అనిత

పాల్గొన్నారు. వర్చువల్‌గా మంత్రి నారాయణ, సత్య కుమార్ యాదవ్ ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై మంత్రులు చర్చించారు. ఈ నేపథ్యంలో గత జగన్ ప్రభుత్వ హయాంలో అశాస్త్రీయంగా జరిగిన జిల్లాల విభజనను సరిదిద్దడంపై మంత్రులు మాట్లాడారు. జిల్లాల విభజన వల్ల ఉన్న ఇబ్బందులను తీరుస్తామని ఎన్నికల సందర్భంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీ మేరకు జీవోఎం ఏర్పాటు చేసి కార్యాచరణ చేపట్టారు. ఇప్పటికే జీఎంవో ప్రాథమికంగా ఇచ్చిన నివేదికపై కొన్ని మార్గదర్శకాలు సీఎం చంద్రబాబు ఇచ్చిన విషయం తెలిసిందే. మండలాలు, పంచాతీయలు విభజన చేయకుండా నియోజకవర్గమంతా ఒకే డివిజన్‌లో ఉండాలని ఇప్పటికే జీఎంవో నిర్ణయించింది. మంత్రుల బృందం సమావేశంలో చర్చించిన అంవాలతో తుది నివేదికను రూపొందించి సీఎం చంద్రబాబుకు మంత్రివర్గ ఉప సంఘం అందజేయనుంది. కేంద్ర ప్రభుత్వం చేయబోయే జనగణనకు ముందే నివేదిక ఇచ్చేందుకు జీవోఎం ప్రయత్నిస్తోంది. ఈ నెల 10వ తేదీన జరిగే కేబినెట్ సమావేశంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణపై కీలక చర్చలు జరిపి మంత్రివర్గ ఉప సంఘం సిఫారసులకు ఆమోదం తెలిపే అవకాశాలు ఉన్నాయి.

# కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే మరింతగా అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి...

ఇస్తే ఎందుకు బాధో చెప్పాలన్నారు. కిషన్‌రెడ్డికి సవాల్ విసిరితే ఎందుకు స్పందించడం లేదు. నిన్న నేను మాట్లాడిన మాటలను వక్రీకరించారు. మొదటి నుంచి నేను సెక్యులర్ భావాలు ఉన్న వ్యక్తిని. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు మైనార్టీలకు అనేక అవకాశాలు కల్పించింది. కొడంగల్‌లో నేను 3 సార్లు గెలవడానికి మైనార్టీల సహకారం ఉంది. 20 నెలల కాంగ్రెస్ పాలనలో మైనార్టీలకు ఇబ్బందులు లేకుండా చూశాం. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఎలా ఇచ్చారని కిషన్‌రెడ్డి అడుగుతున్నారు. ఎందుకు ఇవ్వొద్దో.. కిషన్‌రెడ్డి చెప్పాలన్నారు.. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే కిషన్‌రెడ్డికి ఏం ఇబ్బంది. ప్రధాని మోదీ, మాజీ సీఎం కేసీఆర్ ఒక్కటేనన్నారు. ముస్లింలను భారత రాష్ట్ర సమితి మోసం చేస్తోంది. సవాల్ విసిరి పారిపోవడం కేటీఆర్‌కు అలవాటుగా ఉంది. కేసీఆర్ పదేళ్లలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించారా అని సీఎం ప్రశ్నించారు. కాళేశ్వరం కేసులో సీబీఐ విచారణ ఎందుకు జరిపించడం లేదని రేవంత్‌రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు. మాజీ మంత్రి కేటీఆర్ హైదరాబాద్ అభివృద్ధిపై చర్చలకు రావాలని సవాల్ విసిరారని.. ఆయనకు సవాల్ విసరడం పారిపోవడం అలవాటేనని సెటైర్లు గుప్పించారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి తాను సవాల్ విసిరితే ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌ను ఎందుకు అరెస్ట్ చేయడం లేదో ఢిల్లీలో తేల్చుకోవాలని ఛాలెంజ్ చేశారు. మూసీ రివర్ ఫ్రంట్ ఎందుకు కట్టకూడదో కిషన్‌రెడ్డి చెప్పాలని నిలదీశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక బరిలో అసలు బీజేపీనే లేదని దెప్పిపొడిచారు. ఇక్కడ బీఆర్ఎస్ పేరుతో బీజేపీ ఓట్లు అడుగుతోందని పేర్కొన్నారు. ముస్లింలను బీఆర్ఎస్ మోసం చేస్తోందని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సెంటిమెంట్ పనికి రాదని విమర్శించారు. ఒకవేళ సెంటిమెంట్ అయితే పీజేఆర్‌పై పోటీ పెట్టింది బీఆర్ఎస్ కాదా..? అని అన్నారు. పదేళ్లుగా బీఆర్ఎస్ జూబ్లీహిల్స్‌కి ఏం ఇచ్చిందని నిలదీశారు. కాంగ్రెస్ అంటే ముస్లిం.. ముస్లిం అంటే కాంగ్రెస్ అని అభివర్ణించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌ను గెలిపిస్తే మరిన్ని అభివృద్ధి పనులు చేస్తామని ఉద్ఘాటించారు.

## తెలుగు రాష్ట్రాల్లో కార్తీక పౌర్ణమి సందడి

**సముద్రతీరాలు, నదీతీరాల్లో పుణ్యస్నానాలు**

**ఆలయాల్లో శైవరాధన..కార్తీక దీపాల వెలిగింపు**

**హైదరాబాద్/విజయవాడ,నవంబర్5** తెలుగు రాష్ట్రాల్లో కార్తీకపౌర్ణమిని ఘనంగా జరుపుకున్నారు. వేకువ జామునే సముద్ర, నదీస్నానాలు ఆచరించారు. దగ్గరలోని ఆలయాలకు వెళ్లి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేపట్టారు. గోదావరి, కృష్ణానదుల్లో స్నానం చేయడంతో పాటు, తీరప్రాంతాల్లో ఆలయాల్లో సందడి నెలకొంది. ఇకపోతే శివాలయాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, దీపారాధనలు జరిగాయి. ముఖ్యంగా ఉసిరి చెట్టు కింద దీపారాధన చేసి, అరటి డొప్పలలో దీపాలు వెలిగించి నదిలో వదిలారు. భక్తులు దానధర్మాలు, నదీ స్నానాలు చేసారు. శ్రీశైలంలో కార్తీకపౌర్ణమి సందర్భంగా మల్లన్న దర్శనానికి భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుండే పాతాళగంగలో పుణ్య స్థానాలు ఆచరించి స్వామిఅమ్మవార్ల దర్శనార్థం క్యూలైన్లలో బారులు తీరారు. స్వామిఅమ్మవార్ల దర్శనానికి 4 గంటల సమయం, ప్రత్యేక దర్శాన్నికి 2 గంటల సమయం పట్టింది. కార్తీక పౌర్ణమి సందర్భంగా శైవక్షేత్రాలకు పోటెత్తిన భక్తులు.. ఆలయాల్లో దీపాలు వెలిగించి, పూజలు, అభిషేకాలు చేసారు. వరంగల్ వేయిస్తంబాల దేవాలయం, కాళేశ్వర ముక్తీశ్వర ఆలయం, రామప్ప దేవాలయం, కురవి వీరభద్రస్వామి, పాలకుర్తి సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయాల్లో భక్తుల రద్దీ కొనసాగింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు జరిగాయి. యాదాద్రి లక్ష్మీనరసింహుడి క్షేత్రంలో భక్తుల రద్దీ కనిపించింది. స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని భక్తులతో శైవ క్షేత్రాలు కిటకిటలాడాయి. శివనామస్మరణంతో శివాలయాలు మారుమోగాయి. తెల్లవారుజాము నుండే అలయాలకు చేరుకొని కార్తీక దీపాలు వెలిగించి, భక్తులు ప్రత్యేక అభిషేకాలు చేసారు. మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో కార్తీక పౌర్ణమి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. శైవ క్షేత్రాలకు పోటెత్తిన భక్తులు.. బొంతపల్లి వీరభద్ర స్వామి ఆలయంలో స్వామివారి దర్శనానికి బారులు తీరారు. బీరంగూడ భ్రమరాంబ మల్లికార్జున స్వామి, ఝూరాసంగం కేతకి సంగమేశ్వర, సంగారెడ్డి సోమేశ్వర ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది. కార్తీక పౌర్ణమి సందర్భంగా భద్రాచలం వద్ద గోదావరి నదిలో భక్తుల పుణ్య స్నానాలు ఆచరించారు. కార్తీక దీపాలు వెలిగించి పూజలు చేసారు. మణుగూరు సబ్ డివిజన్ వ్యాప్తంగా కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులతో శివాలయాలు కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచి భక్తులు కార్తీక దీపాలు వెలిగించి, పూజలు చేస్తున్నారు. ధర్మపురి,బాసర, కాళేశ్వరంల వద్ద గోదావరి స్నానాలకు భక్తుల రద్దీ పెరిగింది. అనంతరం ఆలాయాల్లో దీపారాధాన చేపట్టారు.

## బిఆర్ఎస్ తప్పుడు ప్రచారాలు

**మండిపడ్డ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్**

**హైదరాబాద్, నవంబర్5** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల సందర్భంగా తనపై బీఆర్ఎస్ తప్పుడు ఆరోపణలు చేస్తోందని కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు తనపై తప్పుడు నిందలు వేస్తూ, అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ప్రజలు దొంగ సర్వేలను నమ్మరని పేర్కొన్నారు. ప్రజలకు తాను ఎల్లవేళలా అందుబాటులో ఉన్నానని, గతంలో ఓటమి చెందినా ప్రజలతో మమేకం అయ్యానని నవీన్ యాదవ్ మాట్లాడారు. తాను చదువుకున్న వ్యక్తినని, ప్రజల కోసం నిజాయితీగా పని చేయాలనే సంకల్పంతో రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. గతంలో తమ గల్లీకి ఎమ్మెల్యే కూడా రాలేదని, ఇప్పుడు సీఎం వస్తున్నారని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి తనను కుడి భుజంగా భావించడం తమ అదృష్టమని ఆయన పేర్కొన్నారు. తన తండ్రి గతంలో కేసీఆర్‌కు సహాయం చేశారన్న నవీన్ యాదవ్, కేసీఆర్ తమ ఇంటికి వచ్చి సహాయం అడిగారని, శత్రువు ఇంటికి వచ్చినా సహాయం చేస్తామని నవీన్ యాదవ్ అన్నారు. 2018లో తనకు అవకాశం ఇవ్వకుండా బీఆర్ఎస్ అడ్డుకుందని ఆయన విమర్శించారు. తనపై వస్తున్న విమర్శలను పట్టించుకోనని, బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి ఆధారంగా ఓట్లు అడగాలని ఆయన సూచించారు.

## మహిళా క్రికెట్ జట్టుకు మోడీ ఆతిథ్యం

**వారిని మనసారా అభినందించిన ప్రధాని**

**న్యూఢిల్లీ, నవంబర్5** మహిళల వన్డే ప్రపంచ కప్ విజేతగా నిలిచిన భారత క్రికెట్ జట్టును ప్రధాని మోడీ అభినందించారు. మీరు భారత పతాకను ఎగరేసారని ప్రశంసలు కురిపించారు. అసమాన ప్రతిభను పరదర్శించారని ప్రశంసించారు. బుధవారం ప్రధాని నరేంద్ర మోదీని మహిళా క్రికెట్ జట్టు కలిసింది. దిల్లీలోని ప్రధాని నివాసంలో టీమ్‌ఇండియాకు మోదీ ఆతిథ్యం ఇచ్చారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌తో జట్టు సభ్యులు సాయంత్రం ప్రధాని నివాసానికి చేరుకున్నారు. వరల్డ్ కప్ విశేషాలను టీమ్ ఇండియా క్రీడాకారిణులు మోదీతో పంచుకున్నారు. ఈ సందర్భంగా వరల్డ్ కప్ ఛాంపియన్లకు ప్రధాని అభినందనలు తెలిపారు. వరుసగా మూడు ఓటములు, సోషల్ మీడియాలో ఎదురైన ట్రోలింగ్‌ను సైతం ఎదుర్కొని గొప్ప విజేతగా నిలిచారంటూ ప్రశంసించారు. 2017 వరల్డ్ కప్ ÷నైల్‌లో భారత్ చివరి వరకు పోరాడినా విజయం సాధించకలేక రన్నరప్‌తో సరిపెట్టుకుంది. అప్పుడు మిథాలీ రాజ్ నేతృత్వంలోని జట్టు నరేంద్ర మోదీని కలిసింది. తాజాగా ఆ విషయాన్ని ప్రధాని గుర్తు చేసుకున్నారు. అనంతరం భారత ప్లేయర్లు ప్రధానికి వరల్డ్ కప్ ట్రోఫీతోపాటు 'నమో 1' జెర్సీని అందజేశారు. ఈ సందర్భంగా వారితో ప్రధాని గ్రూప్ ఫోటో దిగారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## మల్టీప్లెక్సుల్లో మండుతున్న ధరలు

మొదటిపేజీ తరువాయి...

ద్వారా అమ్మే ప్రతీ టికెట్‌కు సంబంధించిన ఆడిటబుల్ రికార్డ్స్ మెయిన్‌టేన్ చేయాలని ఆదేశించింది. అంతేకాదు.. ఆఫ్‌లైన్‌లో టికెట్ కొనే వారి నుంచి ఐడీ ప్రూఫ్ తీసుకోవాలని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలోనే మల్టీప్లెక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు నిర్ణయంపై ఓ పిటిషన్ వేసింది. ఆ పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహ్తా బెంచ్ తాజాగా విచారణ జరిపింది. ఇ÷చారణ సందర్భంగా జస్టిస్ విక్రమ్ నాథ్ మాట్లాడుతూ.. 'మీరు వాటర్ బాటిల్‌కు 100 రూపాయలు, కాఫీకి 700 రూపాయలు తీసుకుంటున్నారు' అని అన్నారు. ఇందుకు మల్టీప్లెక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా తరఫున కేసు వాదిస్తున్న అడ్వకేట్ ముకుల్ రోహత్గీ స్పందిస్తూ.. 'తాజ్ హోటల్‌లో కాఫీకి 1000 రూపాయలు తీసుకుంటున్నారు. మరి మీరు ఆ రేట్‌ను ఫిక్స్ చేస్తారా?' అని అడిగారు. ఇందుకు విక్రమ్ నాథ్ బదులిస్తూ.. 'ఈ రేట్లు స్థిరంగా ఉండాలి. సినిమా రంగం రోజురోజుకు దెబ్బ తింటోంది. ఇలాంటి సమయంలో జనం వచ్చి సినిమాను ఎంజాయ్ చేసేలా రేట్లు ఉండాలి. లేకపోతే సినిమా హాళ్లు ఖాళీగా ఉండాల్సి వస్తుంది' అని అన్నారు. ముకుల్ స్పందిస్తూ..'కర్ణాటక హైకోర్టు తీసుకున్న నిర్ణయం సరైనది కాదు. ఆఫ్‌లైన్‌లో టికెట్ కొనే వారి నుంచి ఐడీ ప్రూఫ్ తీసుకోమంటే ఎలా?. ఐడీ కార్డులు పెట్టుకుని థియేటర్లకు ఎవరు వస్తారు?' అని ప్రశ్నించారు.

## బీహార్‌లో నేడు తొలిదశ పోలింగ్

మొదటిపేజీ తరువాయి...

ప్రాంతాల్లో మాత్రం ముందస్తు జాగ్రత్తగా సాయంత్రం 5 గంటలకే పోలింగ్ ముగుస్తుంది. తొలి విడత పోలింగ్ జరుగనున్న నియోజకవర్గాల్లో అందరి దృష్టి ప్రధానంగా వైశాలి జిల్లాలోని రఘోపూర్ అసెంబ్లీ నియోజకవర్గంపై ఉంది. ఇక్కడి నుంచి ఆర్జేడీ నుంచి 'మహాగర్‌బంధన్' ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వి యాదవ్ పోటీ చేస్తున్నారు. రెండు సార్లు వరుసగా రఘోపూర్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన ఆయన హ్యాట్రిక్ విజయం కోసం బరిలో ఉన్నారు. గతంలో ఆ నియోజకర్గానికి తేజస్వి తండ్రి లూలూప్రసాద్ యాదవ్ రెండుసార్లు, తల్లి రబ్రీదేవి మూడుసార్లు ప్రాతినిధ్యం వహించారు. ఇద్దరూ రఘోపూర్ నుంచి గెలిచే ముఖ్యమంత్రులు అయ్యారు. మహూవా నియోజకవర్గం కూడా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. లాలూ పెద్ద కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్ కొత్తగా ఏర్పాటు చేసిన 'జన్‌శక్తి జనతా దళ్' నుంచి పోటీ చేస్తున్నారు. ఈ ఏడాది మొదట్లో ఆర్జేడీ నుంచి తేజ్ ప్రతాప్ బహిష్కరణకు గురయ్యారు. ఇటీవల జన్‌సురాజ్ కార్యకర్త దులార్ చంద్ యాదవ్ హత్యకు గురైన మొకామా నియోజకవర్గంలోనూ ఓటర్లు ఎవరికి పట్టం కడతారనే ఆసక్తి నెలకొంది. ఈ హత్య కేసులో అరెస్టయిన అనంత్ సింగ్ మొకామా నుంచి జేడీయూ టిక్కెట్‌పై పోటీలో ఉన్నారు. ఆయన తరఫున కేంద్ర మంత్రి లలన్ సింగ్ ప్రచారం చేశారు. కాగా, గురువారంనాడు పోలింగ్ జరుగనున్న తారాపూర్ నియోజకవర్గంపైనా ఆసక్తి నెలకొంది. ఇక్కడి నుంచి ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర బీజేపీ మాజీ అధ్యక్షుడు సామ్రాట్ చౌదరి పోటీలో ఉన్నారు. గురువారంనాడు పోలింగ్ జరుగనున్న తొలి విడత ఎన్నికల్లో 1,314 మంది అభ్యర్థులు తమ అదృష్టం పరీక్షించుకోనున్నారు. 3.75 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. 50,000కు పైగా పోలింగ్ స్టేషన్లను ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. మహిళల కోసం 1,000కు పైగా ప్రత్యేక బూత్‌లు ఏర్పాటు చేసింది. ఓటర్ ఐడీ కార్డు లేకపోతే ఆధార్, పాన్, పెన్షన్ కార్డు, డ్రైవర్ లైసెన్స్ వంటి 11 పత్రాలు ఉపయోగించుకునే అవకాశాన్ని కేంద్ర ఎన్నికల సంఘం కల్పించింది. భద్రత కోసం పోలీసులు, కేంద్ర బలగాలతో కలిపి 50,000 వేల మందిని మోహరించింది. డ్రోన్లు, సీసీటీవీల పర్యవేక్షణలో పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు జరిగాయి. అసెంబ్లీ ఎన్నికల పోరు ప్రధానంగా ఎన్డీయే, ఇండియా కూటమి మధ్యనే ఉంటుందనే అంచనా ఉండగా, ప్రశాంత్ కిషోర్ జన్‌సురాజ్ పార్టీ కూడా అన్ని స్థానాల్లోనూ పోటీకి దిగింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 8 సభల్లో పాల్గొనగా, రాహుల్ 14 సభల్లో, నితీష్ 41 సభల్లో, తేజస్వి అత్యధికంగా 96 సభల్లో పాల్గొన్నారు. కాగా, రెండో విడత పోలింగ్ 122 నియోజకవర్గాల్లో నవంబర్ 11న జరుగనుంది. నవంబర్ 14న ఫలితాలు వెలువడతాయి.

## కర్నాటక రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి

**మృతులు సంగారెడ్డి జిల్లా వాసులుగా గుర్తింపు**

సంగారెడ్డి,నవంబర్5 కర్ణాటకలోని హల్లిఖేడ్‌లో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. వ్యాను, కారు ఢీకొన్న ఈ ఘటనలో నలుగురు తెలంగాణ వాసులు మృతి చెందారు. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. మృతులను సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం జగన్నాథ్‌పూర్ గ్రామానికి చెందిన నవీన్ (40), రాచప్ప (45), కాశీనాథ్ (60), నాగరాజు (40)గా గుర్తించారు. వీరంతా గానుగాపూర్ దత్తాత్రేయ ఆలయానికి వెళ్లి కారులో తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. కారు ముందు భాగం నుజ్జునుజ్జయింది.

## సంగారెడ్డి జిల్లా వద్ద అదుపుతప్పిన బస్సు

మొదటిపేజీ తరువాయి...

బ్రేక్ ఫెయిల్ కావడంతో బస్సు డివైడర్‌పైకి దూసుకెళ్లి విద్యుత్ స్తంభానికి ఢీకొట్టింది. ప్రమాద సమయంలో బస్సులో 20 మంది ప్రయాణికులు ఉన్నారు. అయితే ప్రయాణికులు ఎవరూ కూడా గాయపడకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదానికి గురైన బస్సు మేడ్చల్ డిపోకు చెందింది. మేడ్చల్ నుంచి ఇస్నాపూర్ వెళ్తుండగా ప్రమాదం జరిగింది. సమాచారం అందిన వెంటనే పటాన్‌చెరు పోలీసులు సంఘటనా స్థలికి చేరుకున్నారు. బస్సులో సాంకేతిక లోపం కారణంగా ప్రమాదం జరిగిందని పోలీసులు నిర్ధారించారు. అయితే ఆర్టీసీ బస్సులకు వరుసగా జరుగుతున్న ప్రమాదాలతో ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్న పరిస్థితి.

## బండి సంజయ్ మరో సంచలన నిర్ణయం

కేంద్రమంత్రి బండి సంజయ్ శుభవార్త అందించారు. ఈ ఏడాది టెన్త్ ఎగ్జామ్ ఫీజును పూర్తిగా చెల్లించేందుకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముందుకొచ్చారు. ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లకు కేంద్ర మంత్రి లేఖ రాశారు. అధికార వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో 12,292 మంది విద్యార్థినీ, విద్యార్థులు పదో తరగతి చదువుకుంటున్నారు. వీరిలో కరీంనగర్ జిల్లాలో 4,847, సిరిసిల్ల జిల్లాలో 4059, సిద్దిపేట జిల్లాలో 1118, జగిత్యాల జిల్లాలో 1135, హన్మకొండ జిల్లాలో 1133 మంది విద్యార్థులున్నారు. వీరందరికీ పరీక్ష ఫీజు చెల్లించాలంటే రూ.15 లక్షలకుపైగా ఖర్చవుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులంతా దారిద్య్ర రేఖకు దిగువన ఉన్నవారే. వారిలో చాలా మంది విద్యార్థుల తల్లిదండ్రులు కూలీ పని చేసి బతికేటోళ్లు. పిల్లలకు పరీక్ష ఫీజు కూడా చెల్లించే పరిస్థితి లేదని తెలుసుకున్న బండి సంజయ్ తన నియోజకవర్గ పరిధిలోని ఆయా స్కూళ్లలో చదివే విద్యార్థుల ఫీజు మొత్తాన్ని చెల్లించాలని నిర్ణయించు కున్నారు. ఆ మొత్తాన్ని తన వేతనం నుండి చెల్లించాలని నిర్ణయించారు. ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లకు లేఖలు పంపారు.

## సోమాజిగూడ ఏరియాలో ప్రచారం చేసిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ ఐదు పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో బుధవారం భాగంగా సోమాజిగూడ డివిజన్‌లోని శాలివాహననగర్ బూత్ అధ్యక్షులతో సమావేశమై, ప్రచార వ్యూహాలపై చర్చించారు. అనంతరం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా క్వార్టర్స్ పరిసరాల్లో గడపగడపకు వెళ్లి ఓటర్లను కలుసుకుని ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుతోనే సాధ్యమవుతుంది అని పేర్కొన్నారు. ప్రజలు విశ్వాసంతో నవీన్ యాదవ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కా గా మంగళవారం మంత్రి శ్రీధర్ బాబుతో అనేక సభలు సమావేశాల కార్యక్రమం లో పాల్గొన్నారు.

## అసైన్డ్ భూములకు పట్టాలు ఇవ్వాలి



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 5/అక్షరం న్యూస్ : -కేసముద్రం మండలం సౌలతండలో అసైన్డ్ భూములను సాగు చేసుకుంటున్నా రైతుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎం సి పి ఐ యు పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ సంవత్సరాల తరబడి అసైన్డ్ భూములను సాగు చేసుకుంటున్నా రైతులకు పాలకులు మాత్రం పట్టాలు ఇవ్వకుండా కాలం గడుపుతున్నారని అట్టి రైతులకు ప్రభుత్వ పథకాలు వర్తించకుండా ఉంటున్నాయని, బ్యాంకు రుణాలు కూడా వచ్చే స్థితి లేదని, యూరియా బస్తాలు కూడా భూమి పట్టా ఉంటేనే వస్తాయని ఆయన అన్నారు. రైతులందరూ సమిష్టిగా ఉద్యమాలకు సిద్ధం కావాలని పట్టాలు సాధించేంత వరకు పోరాటాలు చేయవలసిన సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు. అనంతరం కన్వినింగ్ కమిటీని వేయడం జరిగింది. కన్వీనర్ గా దారావత్ వీరన్న ను ఎన్నుకోవడం జరిగింది. ఇందులో పాల్గొన్నవారు. బానోతు బాల్ సింగ్, గుగులోతు వెంకన్న, బానోతు బాలాజీ, బానోతు శ్రీను, బానోతు అమ్మి, బానోత్ సరోజ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులు ప్రారంభించాలని సిపిఎం రాస్తారోకో

- మండల కార్యదర్శి గోడిశాల వెంకన్న



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 5/అక్షరం న్యూస్ :-కేసముద్రం తాళ్లపూసపల్లి గ్రామంలో శంకుస్థాపన చేసిన రోడ్డు పనులు తక్షణమే ప్రారంభించాలని,నిర్మాణం పూర్తి చేయాలని సీపీఎం రాస్తారోకో నిర్వహించి ఆందోళన చేయడం జరిగింది. సిపిఎం మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న మాట్లాడుతూ 8 -10 -2023న తాళ్లపూస పల్లి ఎరుకల బజార్ నుండి వావిలాలకు, మరియు తాళ్ల పూస పల్లి గ్రామపంచాయతీ నుండి అంబేద్కర్ కాలనీ వయ పెద్ద చెరువు కట్ట నుండి కొత్తూరు రోడ్డు కు ఐదు కోట్ల రూపాయలు నిధులు కేటాయించి శంకుస్థాపన చేశారు, రెండు సంవత్సరాలు అయినా గాని పనులలో పురోగతి లేదని, ఎరుకల బజార్ నుండి వావిలాలకు కంకర పోశారు వదిలేశారు రైతులు పశువులు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని, అంబేద్కర్ నగర్ నుండి కొత్తూరు రోడ్డుకు పోయే పాత దారి వర్షానికి పెద్ద చెరువు కట్ట కింద కొట్టుకుపోయింది రైతుల వ్యవసాయ పనులకు ట్రాక్టర్లు వెళ్లడానికి ఇబ్బందిగా ఉందని తక్షణమే పనులు ప్రారంభించి పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే దశల వారి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి మాదా శ్రీనివాస్, తులసి మొగ్గ శేఖర్,తులసి మొగ్గ వెంకన్న,జాన్పాటి జ్యోతి,మయ్య మహేందర్,మల్లెల సుగుణమ్మ,మేకల భద్రమ్మ,నాగుల వెంకన్న, బత్తుల చిన వెంకటయ్య,పొన్నాల ఉపేందర్, బుద్ధారపు నాగన్న, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# శాతవాహన విశ్వవిద్యాలయంలో గోల్డ్ మెడల్ సాధించిన ఎంబీఏ విద్యార్థులు




జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాల గోదావరిఖనిలో చెందిన ఎంబీఏ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించినందుకు గాను బంగారు పథకాలు సాధించారు ఈనెల 7వ తేదీన శాతవాహన విశ్వవిద్యాలయంలో నిర్వహించే ద్వితీయ స్నాతకోత్సవ వేడుకలలో ఈ బంగారు పథకాలను స్వీకరించబోతున్నారు పీజీ కళాశాలకు చెందిన ఎంబీఏ విద్యార్థులు దూడెం తరుణ 2019- 2020 విద్యా సంవత్సరానికి గాను ఎంబీఏ కోర్సులో అత్యధిక మార్కులు పొందినందుకు బంగారు పథకాన్ని సాధించారు అంతేకాకుండా ఫైనాన్స్ విభాగంలో అత్యధిక మార్కులు పొందినందుకుగాను మరొక బంగారు పతకాన్ని గెలుచుకున్నారు 2019- 20 విద్యా సంవత్సరంలో హెచ్ ఆర్ విభాగంలో అత్యధిక మార్కులు సాధించినందుకు గాను మునిగంటి మౌనిక బంగారు పతకాన్ని గెలుచుకున్నారు 2020-21 విద్యా సంవత్సరంలో ఫైనాన్స్ విభాగంలో దేవులపల్లి ఉషశ్రీ బంగారు పతకాలు సాధించింది 2021- 22 విద్యా సంవత్సరానికి గాను ఎంబీఏ కోర్సులో అత్యధిక మార్కులు సాధించినందుకు గాను మరియు ఫైనాన్స్ విభాగంలో అత్యధిక మార్కులు సాధించినందుకు గాను పున్నం కళ్యాణి రెండు బంగారు పథకాలను సాధించారు అదేవిధంగా 2021-22 విద్యాసంస్థల్లో హెచ్ ఆర్ విభాగంలో అత్యధిక మార్కులు సాధించినందుకు గాను కందూరి కళ్యాణి బంగారు పతకాని సాధించారు 2022- 23 విద్యా సంవత్సరంలో ఎంబీఏ కోర్సులో అత్యధిక మార్కులకు గాను మరియు ఫైనాన్సు విభాగంలో అత్యధిక అత్యధిక మార్కులు పొందినందుకు చిట్టవేణి సాగరిక రెండు బంగారు పతకాలు సాధించారు ఈ ద్వితీయ స్నాతకోత్సవంలో పీజీ కళాశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు 9 బంగారు పథకాలు సాధించిన పట్ల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఈ మనోహర్ అధ్యాపకులు డాక్టర్ రవి డాక్టర్ ప్రసాద్ సావిత్రి అజీజ్ సల్మా సుల్తానా డాక్టర్ సుధా డాక్టర్ అంబికా డాక్టర్ రఘుపతి అనిల్ కుమార్ రమ్యశ్రీ రవీందర్ తదితరులు విద్యార్థిని విద్యార్థులను అభినందించారు

## అండర్ బ్రిడ్జి నిర్మాణం

**కల నెరవేరబోతున్న సందర్భంగా సంతోషాన్ని వ్యక్తం చేసిన కమ్యూనిస్టు పార్టీల నాయకులు.**




మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 5/అక్షరం న్యూస్ :-

కేసముద్రం మండలం మున్సిపాలిటీగా రూపాంతరం చెంది అభివృద్ధి దిశగా ఓ పక్క రోడ్డు వెడల్పు కార్యక్రమం జరుగుతా ఉంటే ఈ సందర్భంగా మండలానికి మరో శుభవార్త అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టడం సంతోషకర విషయం అని అన్నారు. మండలానికి అండర్ బ్రిడ్జి సాంక్షన్ తెప్పించినటువంటి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కమ్యూనిస్టు పార్టీల నాయకులు మార్తినేని పాపారావు,చొప్పరి శేఖర్, ఆవుల కట్టయ్య, శివారపు శ్రీధర్, మోడెం వెంకటేశ్వర్లు,మరిపెల్లి మొగిలి, నీరుటి జలంధర్, జాటోత్ బిచ్చ నాయక్ మడత నారాయణ,సంద వెంకన్న, సింగని బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములు



మహబూబాబాద్ /కేసముద్రం/నవంబర్ 5/అక్షరం న్యూస్:-

కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ ధర్మశాస్త్ర దేవాలయంలో వందలాది మంది వివిధ గ్రామాలకు చెందినస్వాములు వారి కుటీరం గురుస్వామితో కలిసి మాల ధరించారు. వీరందరికీ దేవాలయ ప్రధాన తంత్రి బ్రహ్మశ్రీ విష్ణు నారాయణ పొట్టి మాల ధారణ గావింప చేసినారు. ఈ సంవత్సరం ఇంత పెద్ద సంఖ్యలో స్వాములు మాల ధరించడం మొదటిసారి బుధవారం మాలధారణ కార్యక్రమంలో అలంకానిపేట, కోరుకొండ పల్లి, రెడ్డి నాయక్ తండ, బొల్లికొండ, బిచ్చ నాయక్ తండ ,నారాయణపురం, నెక్కొండ, చిన్నకోరుపోలు, గోవిందాపురం, ఆలేర్, ఎన్టీఆర్ నగర్, రాజుల కొత్తపల్లి తిరుమలగిరి కి చెందిన గురు స్వాములు మాదాసురవి, రాగిరి రవీందర ఏ సురేందర,నీలం ఎలేందర్, కుమారస్వామి, బిచ్చు నాయక్,వీరన్న ,వెంకన్న ,ప్రభాకర్ రెడ్డి గురు స్వాములు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే శ్రీయంత్రయుత ఏకశిలా పదినిట్టాంబడి కలిగియుండి తెలంగాణ రాష్ట్ర స్థాయిలో కేసముద్రం దేవాలయం గుర్తింపు పొందడం వలన ఈ సంవత్సరం దేవాలయంలో మాలాధారణ భారీ స్థాయిలో పెరుగుతుందని దేవాలయ కమిటీ సభ్యులు తెలియజేశారు

## వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు సకాలంలో మరమ్మతులు



**జిల్లా గ్రంధాలయ చైర్మన్ రాంబాబు**

జిల్లా గ్రంధాలయ చైర్మన్ రాంబాబుజనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )నవంబరు 05: తుఫాన్ ప్రభావంతో మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు సకాలంలో మరమ్మతులు చేపట్టడానికి సత్వర చర్యలు తీసుకుంటున్నామని జిల్లా గ్రంధాలయ చైర్మన్ మారజోడు రాంబాబు అన్నారు. మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న మాదారం- రఘునాథపల్లి, బాంజీపేట-శ్రీమన్నారయ ణపురం, కంచనపల్లి-రఘునాథపల్లి రోడ్లను జిల్లా గ్రంధాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాద్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి బుధవారం సందర్శించి దెబ్బతిన్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్ల తాత్కాలిక మరమ్మతులకు అవసరమైన నిధులను అంచనా వేయాలని అధికారులకు సూచించారు. యుద్ధ ప్రాతిపదికన దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకరావడానికి సత్వర చర్యలు తీసుకుంటామని రాంబాబు ప్రజలకు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అద్యక్షుడు కోళ్ల రవిగౌడ్, ఆర్అండ్ బి డిఈ అశోక్ కుమార్, ఎఇ రుతిక్ గొట్టం భాస్కర్ రెడ్డి, సంపత్, శ్రీనివాస్, రాంరెడ్డి, అశోక్. ముకుంద రెడ్డి, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకాల కొనుగోలు కోసం లైబ్రరీకి పదివేల రూపాయలు ఇచ్చిన ఐఏఎస్ అధికారి నరహరి



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

జన విజ్ఞాన పరిషత్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక మాతంగి కాంప్లెక్స్ లో నిర్వహిస్తున్న లైబ్రరీ కి ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు,మధ్య ప్రదేశ్ సమాచార శాఖ కమిషనర్ పరికిపండ్ల నరహరి లైబ్రరీ లో కొత్త పుస్తకాల కొనుగోలుకై 10000/- రూపాయలను బుధవారం ఫౌండేషన్ సీఈవో తీగుట్ల రమేష్, ఫౌండేషన్ ఫైనాన్స్ మేనేజర్ కీర్తి నాగార్జున ద్వారా అందించారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన పరిషత్ అధ్యక్షులు ఎరుకల లక్ష్మణ్ రావు మాట్లాడుతూ సమాజంలో నూతన ఆవిష్కరణల ప్రక్రియకు,తద్వారా దేశ ప్రగతికి గ్రంథాలయాలు ఎంతగానో దోహదపడతాయని,సమాజంలో గ్రంథాలయాల ప్రాముఖ్యతను గుర్తించి నూతన పుస్తకాల కొనుగోలుకు పది వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించిన కలెక్టర్ నరహరి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధ్యక్షుడు ఎరుకల లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి జూపాక పోశం ,సభ్యులు మాలెం మధు ,మద్రి ఐలయ్య, 'సంకే అశోక్ ,దేవ వెంకటేశం, నంది నరేష్, కడమండ శ్రీహరి, మొండయ్య ,అందుగుల రాజేశం,తదితరులు పాల్గొన్నారు .

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఇంటింటి ప్రచారం లో పాల్గొన్న యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అజ్మీరా సురేష్ నాయక్.



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 5/అక్షరం న్యూస్ :-జూబ్లీహిల్స్ లోని బోరబండ డివిజన్ లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా ఇంటింటి ప్రచారం లో పాల్గొని నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పని చేస్తుందని జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ కి అండగా ఉండాలని కోరారు గత పది సంవత్సరాల నుండి జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి గురించి పట్టించుకోని బి ఆర్ఎస్ పార్టీ నేడు ఏ ముఖం పెట్టుకొని జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ఓట్లు అడుగుతుందో చెప్పాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న రేవంత్ రెడ్డి గారి నాయకత్వాన్ని బలపరిచి స్థానిక అభ్యర్థి అయినటువంటి నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మహబూబాబాద్ మండల మహిళా అధ్యక్షురాలు స్వర్ణలత, యూత్ కాంగ్రెస్ నాయకులు బానోత్ సాయికుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 200 మెగా వాట్ల నుంచి 84849 మెగావాట్లకు 51 సంవత్సరాల ఎన్టీపీసీ జైత్రయాత్ర





**నవంబర్ 7న ఎన్టిపిసి ఆవిర్భావ దినోత్సవం**

జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ప్రస్తుతం దేశానికి 17% విద్యుత్ వెలుగులు అందిస్తున్న ఎన్ టి పి సి సంస్థ తన 51 సంవత్సరాల జైత్రయాత్రను పూర్తిచేసుకునీ కొత్త వెలుగుల దిశగా ముందుకు పోతోంది. 1975 నవంబర్ 7 న కేంద్ర ప్రభుత్వం చట్టం చేయడం ద్వారా ఎన్టిపిసి ఆవిర్భవించింది. తొలత 200 మెగావాట్ల దాద్రి రాష్ట్ర ప్రభుత్వ విద్యుత్ ప్లాంట్ ను టేక్ ఓవర్ చేసిన అనంతరం తన సొంత జైత్రయాత్రను ప్రారంభించింది. అంతర్జాతీయ ప్రమాణాలతో క్రమశిక్షణతో చక్కటి విలువలతో ఎన్టిపిసి దేశాభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషిస్తుంది. మహారత్న కంపెనీగా ఎదిగిన ఈ ప్రభుత్వ రంగ సంస్థ దేశ ఆర్థిక అభివృద్ధికి ముఖ్య కారణమైన విద్యుత్ ఉత్పత్తిని విరాటంకంగా అందిస్తోంది.

అభివృద్ధికి ఇంధన శక్తి అయిన ఎన్టిపిసి

1975లో స్థాపించబడిన నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్టిపిసి) దేశ విద్యుత్ ఉత్పత్తిలో అగ్రగామిగా నిలిచింది. ఐదు దశాబ్దాలకుపైగా సుదీర్ఘ ప్రయాణంలో సంస్థ స్థాపిత సామర్థ్యాన్ని 84,849 మెగావాట్లకు పెంచుకుంది. దేశవ్యాప్తంగా బొగ్గు, వాయువు, నీరు, సౌరశక్తి ఆధారంగా ప్లాంట్లను నడుపుతూ దేశ విద్యుత్ భద్రతకు కీలకంగా మారింది.

సంస్థ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, జార?ండ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, రాజస్థాన్, బీహార్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, అసోం, త్రిపుర రాష్ట్రాల్లో థర్మల్, గ్యాస్, జల, సౌర విద్యుత్ ప్లాంట్లను నిర్వహిస్తోంది. 2025 నాటికి మొత్తం స్థాపిత సామర్థ్యం 85 గిగావాట్లకు చేరగా, 2032 నాటికి 130 గిగావాట్లకు పెంచే లక్ష్యంతో అడుగులు వేస్తోంది.

విద్యుత్ ఉత్పత్తి కంటే మించి పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛ శక్తి ఉత్పత్తి దిశగా కూడా ఎన్టిపిసి నూతన దిశగా పయనిస్తోంది. సంస్థ ఇప్పటికే పునరుత్పత్తి శక్తి రంగంలో 20 గిగావాట్ల ప్రాజెక్టులను అమలు చేస్తోంది. 2032 నాటికి తన మొత్తం సామర్థ్యంలో కనీసం 45 శాతం పునరుత్పత్తి శక్తి ఆధారంగా ఉత్పత్తి చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకుంది.

సంస్థ ప్రస్తుతం తొమ్మిది బొగ్గు గనుల అభివృద్ధి బాధ్యతలు చేపట్టగా, వాటిలో మూడు ఉత్పత్తి దశలోకి వచ్చాయి. ఈ గనుల ద్వారా స్వీయ ఇంధన సరఫరాతో విద్యుత్ ఉత్పత్తి ఖర్చులను తగ్గించుకోవడమే కాకుండా, దేశంలో ఇంధన స్వావలంబన సాధనలో భాగమవుతోంది.

ఇటీవలి కాలంలో ఎన్టిపిసి హైడ్రోజన్ శక్తి దిశగా కూడా అడుగులు వేస్తోంది. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాటు కోసం ఆంధ్రప్రదేశ్‌లో 20 గిగావాట్ల సామర్థ్యంతో ప్రాజెక్టు ప్రారంభించింది. ఈ ప్రాజెక్టు ద్వారా రోజుకు దాదాపు 1,500 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకుంది. అదే విధంగా గ్రీన్ మిథనాల్, గ్రీన్ యూరియా, సుస్థిర విమాన ఇంధనం వంటి ఉప ఉత్పత్తుల తయారీని కూడా లక్ష్యంగా పెట్టుకుంది.

ఇవి మాత్రమే కాకుండా, లేహ్‌లో హైడ్రోజన్ ఇంధన బస్సులు, భువనేశ్వర్‌లో హైడ్రోజన్ ఫ్యూయల్ స్టేషన్ వంటి ప్రాజెక్టులను కూడా విజయవంతంగా ప్రారంభించింది. దీని ద్వారా హైడ్రోజన్ ఆధారిత రవాణా, శుద్ధ శక్తి వాడకాన్ని ప్రోత్సహిస్తోంది.

ఏటా లాభదాయకంగా కొనసాగుతున్న సంస్థ 2025 ఆర్థిక సంవత్సరంలో గణనీయమైన ఆదాయం సాధించింది. వార్షిక నివేదిక ప్రకారం, ఎన్టిపిసి సుమారు రూ. 1.88 లక్షల కోట్ల ఆదాయం, రూ. 18 వేల కోట్ల నికర లాభం నమోదు చేసింది. 2024-25లో సంస్థ సగటు విద్యుత్ ఉత్పత్తి 400 బిలియన్ యూనిట్లకు చేరింది.

భారతదేశానికి విశ్వసనీయ విద్యుత్ సరఫరా అందిస్తూ, పునరుత్పత్తి శక్తి మార్గంలో ముందడుగు వేస్తున్న ఎన్టిపిసి దేశ విద్యుత్ రంగానికి కంచుకోటగా నిలుస్తోంది. శుద్ధ శక్తి ఉత్పత్తి, పర్యావరణ పరిరక్షణ, ఆవిష్కరణల కలయికతో ఎన్టిపిసి తన 52వ సంవత్సరాన్ని అభివృద్ధి దిశగా మరో మైలురాయి నెలకొల్పే దిశగా ముందుకు పోతున్నది. థర్మల్ విద్యుత్తు స్థాపన ప్రధాన ఆధారంగా స్థాపించిన ఎన్టిపిసి 50 సంవత్సరాల తర్వాత థర్మల్ విద్యుత్తును తగ్గించుకునే దిశగా అడుగులు వేస్తున్నది. ఇదే క్రమంలో సోలార్ అను విద్యుత్ ప్రధాన లక్ష్యంతో ముందుకు పోతోంది. మరో 20 సంవత్సరాలలో థర్మల్ విద్యుత్తు ఉత్పత్తి భారీగా పడిపోయే అవకాశం ఉంది.



## రాజ్ మొహమ్మద్ జాన్ బీ స్వచ్ఛంద సేవ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



వైద్య శిబిరంలో వైద్యసేవలు అందించిన వైద్యులు,సిబ్బంది కి కృతజ్ఞతలు ఐఎన్.టి. యుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్: ఎం.డీ రజాక్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ చుంచుపల్లి/ నవంబర్ 05 /అక్షరం న్యూస్‌బీ ఖమ్మం శరత్ మాక్సివిజన్ మరియు హైదరాబాద్ యశోదహాస్పిటల్స్ సహకారంతో రాజ్ మొహమ్మద్ జాన్ బీ స్వచ్ఛంద సేవ ఆధ్వర్యంలో రుద్రంపూర్ లోని జడ్పీ హైస్కూల్ నందు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడమైనది. ఈ శిబిరంలో కంటి సమస్యలు, గుండె , ఈసీజీ,జనరల్ మెడిసిన్, బోన్ డేన్సిటీ పరీక్షలు ఉచితంగా చేయడం జరిగింది. ఈ క్యాంపు ద్వారా 10 మందికి ఉచిత కంటి ఆపరేషన్ నిమిత్తం ఖమ్మం తరలించడం జరిగిందనీ నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ క్యాంపు ఉద్దేశించి ప్రజలు మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా పేద ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన టెస్టులు చేయించుకోవడానికి ఈ అవకాశం కల్పించిన రాజ్ మహమ్మద్ జాన్ బి స్వచ్ఛంద సేవా సంస్థకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఐఎన్.టి.యుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డీ రజాక్, స్వచ్ఛంద సేవ సంస్థ డైరెక్టర్ పాషా జునైద్, కొమరయ్య, పంచాయితీ సెక్రటరీ రోహిణి,కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకన్న, లక్ష్మణ్, ఉపేందర్, వీరభద్రం, రామ్మూర్తి, వెంకటేష్, కళ్యాణ్,టీ వెంకన్న, సంపత్,వెంకటేశ్వర్లు,పెద్ది రాజు, మారేష్, తదితరులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమానికి సహకరించిన గరీబుపేట, జడ్పీ హైస్కూల్ హేచ్.ఏం లీల మరియు స్టాఫ్ కీ ప్రత్యకమైన ధన్యవాదము తెలియజేయడం జరిగింది.

## గొర్రె బోడు తండాకు రోడ్డు నిర్మించండి



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) నవంబరు 05:

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని గిద్దెబండ తండా గ్రామ పంచాయ తీ పరిదిలోని గొర్రెబోడు తండా మట్టి రోడ్డుపై పూర్తిగా మట్టి, ఇసుక కూడుకపోవడంతో తండావాసులు నడవడానికి నరకయాతన అనుభవిస్తున్నారు. వరి ధాన్యం. పత్తిని ట్రాక్టర్లలో కొనుగోలు కేంద్రాలకు తరలించడానికి రైతులు తీవ్ర ఇబ్బందు లు ఎదెర్కోవాల్సిన దుస్థితి నెలకొంది. ఈ రోడ్డు గుండా మేకలగట్టుకు నిత్యావసర సరకులు కొనుగోలు చేయడానికి, విద్యార లు పాఠశాలకు వెళ్లడానికి నానా అవస్థలు పడుతున్నారు. తండావాసుల సౌకర్యార్థం యుద్ధ ప్రాతిపదికన రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి రోడ్డు కష్టాల నుండి గట్టెక్కించాలి...మహాప్రభో అంటూ... తండావాసులు అధికారులకు మొర పెట్టుకుంటున్నారు....

## జిల్లా ప్రజలకు “ధర్మ” అందించిన సేవలు చిరస్మరణీయం

- గిరిజన ఉద్యమ కెరటం ‘ధర్మ’ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/సుజాతనగర్/ నవంబర్ 05/అక్షరం న్యూస్‌బీ గిరిజనుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకోసం గుగులోత్ ధర్మ నిర్వహించిన ఉద్యమాలు నేటితరానికి ఆదర్శమని, ఆయనలేని లోటు తీర్చలేనిదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు, గిరిజన నేత గుగులోత్ ధర్మ ద్వితీయ వర్ధంతి సందర్భంగా సుజాతనగర్ మండలంలోని మంగపేట గ్రామంలో ఏర్పాటు చేసిన ధర్మ విగ్రహావిష్కరణ, సంతాపసభలో అయన పాల్గొని మాట్లాడారు. గుగులోత్ ధర్మ ఉమ్మడి ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమాలకు దిక్సూచిలాంటివారని, ఎన్నో ప్రజా, రైతు, గిరిజనోద్యమాలకు నాయకత్వం వహించారని, ప్రజలకు ఒక్కతాటిపైకి తెచ్చి ప్రజా ఉద్యమాలు నిర్మించడం ద్వారా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించాడని కొనియాడారు. అనంతరం విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మండల నాయకులు భూక్యా దస్రు, కుమారి హన్మంతరావు, జక్కుల రాములు తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ ఆస్తుల్ని ఉమ్మీద్ పోర్టల్ లో నమోదు నమోదు చేసుకోవాలి



ఖమ్మం జిల్లా/ జడ్పీ సెంటర్/ నవంబర్ 05/ అక్షరం న్యూస్‌బీ మైనారిటీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన ఉమ్మీద్ పోర్టల్ లో వక్ఫ్ ఆస్తుల్ని డిసెంబర్ 5వ తారీఖుకు ముందు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని జమాతే ఇస్లామి హింద్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఉస్మాన్ పిలుపునిచ్చారు. మంగళవారం జమాతే ఇస్లామి హింద్ ఖమ్మం నగర కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వక్ఫ్ చట్టం అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మన ఆధీనంలో ఉన్న మసీదులు , దర్గాలు , స్మశాన వాటికలు, మదర్సాలు మరియు వక్ఫ్ కు చెందిన ఇతర ఆస్తులను తగిన పత్రాలతో సమర్పించాలని తెలిపారు. ఈ విషయంలో ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే ఖమ్మం జిల్లా వక్ఫ్ బోర్డ్ ఇన్స్పెక్టర్ ఫయాజుద్దీన్ ని సంప్రదించాలని కోరారు .ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామీ హింద్ ఖమ్మం నార్త్, సౌత్, ఈస్ట్ బాధ్యులు యూసుఫ్ షరీఫ్ నిజాముద్దీన్, అబ్దుల్ సుబూర్,కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తాజుద్దీన్ ఖాన్, షరీఫ్, పట్టణ అధ్యక్షులు జహంగీర్ షరీఫ్ మరియు వివిధ మసీదు కమిటీల బాధ్యులు ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## సిపిఐ వందేళ్ల ఉత్సావాలకు హమాలీ శ్రమజీవుల విరాళం”1.00.116”

శ్రామికుల ఎర్ర జెండాను మరింత ఎరుపెక్కిద్దాం



అన్నివర్గాల ప్రజలు శతవసంతోత్సవాల్లో భాగస్వామ్యం కావాలి సిపిఐ జిల్లా కార్యదర్శి : ఎస్ కె సాబీర్ పాషా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ నవంబర్ 05 /అక్షరం న్యూస్‌బీ డిసెంబర్ 26న ఖమ్మం నగరంలో సిపిఐ శతవసంతల ముగింపు సందర్బంగా జరిగే బహిరంగ సభ, ఉత్సావాల జయప్రదం కోసం అన్నివర్గాల నుంచి సంపూర్ణ సహకారం అందుతోందనీ, ఉత్సావాల జయప్రదానికి తాము సైతం అంటూ పట్టణంలోని పెద్ద బజార్ హమాలీ వర్కర్స్ యూనియన్ సభ్యులు తమ శ్రమఫలితం నుంచి కూడబెట్టిన రూ.100116లను బుధవారం కార్మిక అడ్డాలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషాకు అందించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ కార్మికులు, శ్రామికులు, కర్షకులు, పేదవర్గాల జెండా ఎర్ర జెండానేని, వందేళ్లుగా ఎర్ర జెండాను మోస్తూ తమ సమస్యల పరిస్కారంకోసం అలుపెరగని పోరాటాలు చేస్తున్నారన్నారు. శ్రామికుల ఎర్ర జెండాను మరింత ఎరుపెక్కించి బలమైన ఉద్యమాలు నిర్మించడం ద్వారా ప్రజావ్యతిరేక పాలకుల మెడలు వంచాలని పిలుపునిచ్చారు. సిపిఐ వందేళ్ల ఉత్సావాల సందర్బంగా ఖమ్మంలో ఐదు లక్షల మందితో జరిగే బహిరంగ సభ, ఉత్సావాలను సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు కదలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, కార్యదర్శి గెడ్డాడు నగేష్, మాజీ కౌన్సిలర్ సత్యనారాయణాచారి, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, తరాల రాజు, నీలం మొగలి, వెలిశాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావును పరామర్శించిన బి ఆర్ఎస్ నాయకుడు వై, కుమార్ గౌడ్



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) నవంబర్ 05:

తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు ఇటీవల మరణించడంతో బుధవారం హైదరాబాదులో ఆయన స్వగృహంలో స్టేషన్ ఘనాపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య నాయకత్వంలో రఘునాథపల్లి మండలం బీఆర్ఎస్ నాయకులు బుధవారం పరామర్శించారుఈ సందర్భంగా స్టేషన్ ఘనాపూర్ బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి ఎర్రోళ్ల కుమార్ గౌడ్ మాట్లాడుతూ సత్యనారాయణ రావు మృతి బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.. హరీష్ రావు నిరంతరం ప్రజాసేవ, కార్యకర్తల కోసం పనిచేస్తున్నారని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులుగూడ కిరణ్ కుమార్,మండల కన్వీనర్, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మునిపట్ల విజయ్, కుర్ర రాజేందర్ నాయక్,దుబ్బాక హరీష్ గౌడ్, మహేందర్ రెడ్డి,ముప్పిడి సాంబ,బొంగు ఐలయ్య, బాల్నే పరుశరాములు, తదితరులు పాల్గొన్నారు.

# బంజారాల ఆరాధ్య దైవమైన తుల్జా భవాని జాతర ఏర్పాటుకు స్థలం, నిధులు కేటాయించాలి

**●వైరా ఎమ్మెల్యేను కలిసిన భద్రాద్రి జిల్లా బంజారా జేఏసీ చైర్మన్ డాక్టర్ శంకర్ నాయక్, వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయక్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 05/ అక్షరం న్యూస్‌బీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో బంజారాల ఆరాధ్య దైవమైన సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్, శ్రీశ్రీశ్రీ తుల్జా భవాని జాతర ఏర్పాటుకు చేయుట గురించి కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, తెలంగాణ అటవీ శాఖ బోర్డు సభ్యులు, వైరా నియోజకవర్గ శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బంజారా సంఘాల జేఏసీ చైర్మన్ డాక్టర్ శంకర్ నాయక్, వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయక్‌ల ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందచేశారు. జిల్లాకు చెందిన బంజారా ఉపాధ్యాయ, ఉద్యోగ, సాధులు, బంజారా సంఘాల నాయకులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు సుమారు 50 మందికిపైగా హైదరాబాద్‌కు తరలి వెళ్లి రాందాస్‌నాయక్‌ను కలిశారు. ఈ సందర్భంగా బంజారా సంఘాల జేఏసీ చైర్మన్ డాక్టర్ శంకర్‌నాయక్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బంజారాల ఆరాధ్య దైవాలకు సంబంధించి ఎటువంటి ఆలయాలు, జాతర స్థలాలు లేవని, దీనివల్ల ప్రతీ యేటా జాతరలు నిర్వహించేందుకు బంజారా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి బంజారాలు కీలకపాత్ర పోషించారని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 4 లక్షలకు పైగా బంజారా జనాభా ఉన్నారని పేర్కొన్నారు. గతంలో జిల్లా కేంద్రంలోని రేగళ్ల ప్రాంతంలో కొంత స్థలాన్ని ప్రభుత్వం కేటాయించినప్పటికీ అనివార్య కారణాల వల్ల ఆలయ నిర్మాణం జరగలేదని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. సంత్ శ్రీశ్రీశ్రీ సేవా లాల్ మహారాజ్, శ్రీశ్రీశ్రీ తుల్జా భవాని ఆలయ నిర్మాణంతోపాటు జాతర నిర్వహణ కోసం అవసరమైన స్థలాన్ని అన్ని అనుమతులతో ప్రభుత్వం కేటాయించే విధంగా కృషి చేయడంతోపాటు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయాలని, అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ మేరకు స్పందించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి త్వరితగతిన అన్ని అనుమతులతో స్థలం కేటాయించడంతోపాటు జాతర నిర్వహణకు అవసరమైన నిధులు, సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం జేఏసీ నాయకులు మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్‌ను కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బంజారాలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను విన్నవించారు. శ్రీశ్రీశ్రీ తుల్జా భవాని జాతర ఏర్పాటుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగదంబసేన వ్యవస్థాపక అధ్యక్షులు తేజావత్ రాములు, సాధుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నూనావత్ శంకర్, బిచ్చ సాధు, వస్రాం సాధు, బంజారా భవన్ పాల్వంచ కమిటీ నాయకులు భూక్య చందు, బానోత్ రాము, జిల్లా జేఏసీ నాయకులు ధరావత్ కాన్షీరాం, బానోత్ రమేష్, డాక్టర్ వెంకట్, జాటోత్ భరత్, టిఎస్‌టిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘ జిల్లా అధ్యక్షులు బి.మోహన్, సపావత్ బాలకృష్ణ, జర్పుల బిక్కులాల్, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు మాళోత్ శివ నాయక్, ధరావత్ కృష్ణ, ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ కేశవ్ నాయక్, ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి గుగులోత్ మోహన్ నాయక్, చంద్రుగొండ మండల అధ్యక్షులు భూక్య రాందాస్ రాథోడ్, జిల్లా నాయకులు బానోత్ చందర్ నాయక్, ఏజెన్సీ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బానోత్ లాల్‌సింగ్ నాయక్, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు గుగులోత్ భద్రు నాయక్, భారతీయ గోర్‌బంజారా ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ దుర్గా ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోడ గణేష్, గుగులోత్ కోటి, బానోత్ రాము, జర్నలిస్టు సంఘాల నాయకులు బానోత్ నాగేశ్వరరావు, బానోత్ రమేష్, బానోత్ రాందాస్, ధరావత్ వెంకన్న, బీఆర్ఎస్ నాయకులు మూడ్ జయరాం నాయక్, బీజేపీ లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు మాళోత్ గాంధీనాయక్, సీపీఐ నాయకులు మాళోత్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహాదేవ స్వామి ఆలయంలోభక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి వేడుకలు

- కార్తీక దీపాలతో ఆలయాలు కళకళ
- ఆలయ కమిటీ చైర్మన్ కూరెల్లి పెద్ద ఉపేందర్



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )నవంబర్ 05:

పరమ శివుడికి ఇష్టమైన కార్తీక మాసం పౌర్ణమి రోజు బుధవారం భక్తులతో మండల కేంద్రం తో పాటు మండలంలోని ప్రతి ఆలయంలో దీపాలతో కళకళలాడింది, మండల కేంద్రంలోని శ్రీ మహాదేవ స్వామి ఆలయంలో తెల్లవారుజాము నుండి మహిళలు భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఇళ్లల్లో దేవాలయాల్లో దీపాలను వెలిగించి శివయ్యను ఆదరించారు. అభిషేకాలు చేసి స్వామివారి ఆలయంలో మహిళలు దీపారాధన చేసి తులసి కళ్యాణ నిర్వహించారు.కార్తీక పౌర్ణమి రోజున శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ లగిశెట్టి బిక్షపతి దంపతులు ప్రజలకు భోజనాలను ఏర్పాటు చేశారు.శ్రీ మహాదేవ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కూరెళ్ల పెద్ద ఉపేందర్ రేణుక దంపతులు స్వామివారి ఆలయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు.. దీనితో ఆలయం లో ప్రజలు భక్తులతో పండుగ వాతావరణం నెలకొంది.. మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు భక్తిశ్రద్ధల మధ్య కార్తీక పౌర్ణమి వేడుకలు నిర్వహించారు,ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి పిండిప్రోలు శ్రీనివాస్ శర్మ, వేద కుమార్ గుప్తా, సప్తగిరి, లగిశెట్టి లింగయ్య, బచ్చు చిరంజీవి, మంజుల, రమాదేవి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు

## ఐటిఐ కళాశాల అభివృద్ధికి కోటి రూపాయల నిధులు మంజూరు

**ఎమ్మెల్యే విజయరామరావుకి కృతజ్ఞతలు తెలిపిన ప్రజానీకం**



పెద్దపల్లి టౌన్ నవంబర్ 05 అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐ.టి.ఐ కళాశాలలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వాకర్స్ సౌకర్యార్థం నూతన వాకింగ్ ట్రాక్ మరియు కళాశాలలో హైమాక్స్ లైట్స్, టాయిలెట్స్, డ్రైనేజీ మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు కోసం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ప్రభుత్వం తరుపున 1 కోటి రూపాయల నిధులను మంజూరు చేపించినందుకు వాకర్స్ అసోసియేషన్ వారు మరియు పట్టణ ప్రజానీకం ఎమ్మెల్యే విజయరమణరావుకి మరియు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచిపెడుతూ ఘనంగా సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయరమణరావు నిబద్ధత కలిగిన వ్యక్తి అని అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో నూతన వాకింగ్ ట్రాక్ మరియు హైమ్యాక్స్ లైట్లు, టాయిలెట్స్, డ్రైనేజీ వ్యవస్థ మరియు ఇతర అభివృద్ధి పనులకు రూ. 1 కోటి నిధులను మంజూరు చేపించడం గొప్ప విషయమని అన్నారు ఎమ్మెల్యే విజయరమణరావు నేతృత్వంలో పెద్దపల్లి పట్టణం మరియు నియోజకవర్గం అభివృద్ధి పథంలోకి దూసుకుపోతోందని వారు కొనియాడారు అడిగిన వెంటనే ఐటిఐ కళాశాలను అభివృద్ధి పరుస్తున్న ఎమ్మెల్యేకు వారందరు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ వారు, మాజీ కౌన్సిలర్లు, పెద్దపల్లి పట్టణ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు

## అల్లెంకి భూమయ్య గారి కళ్ళు సజీవం

**విషాద సమయంలో మానవత్వాన్ని చాటుకున్న కుటుంబసభ్యులు**

పెద్దపల్లి టౌన్ నవంబర్ 05 అక్షరం న్యూస్

పెద్దపల్లి రెసిడెంట్ టీచర్స్ కాలనీ సభ్యుడు అల్లెంకి సత్యనారాయణ తండ్రి అల్లెంకి భూమయ్య పరమపదించగా ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు మానవత్వాన్ని చాటుకుంటూ తమ తండ్రి నేత్రాలు దానం చేయడం ద్వారా మరో ఇద్దరికి చూపును ప్రసాదించాలనే గొప్ప నిర్ణయాన్ని తీసుకొని ఈ విషయాన్నీ లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి దృష్టికి తీసుకువచ్చారు. లయన్స్ క్లబ్ వారు ఈ విషయాన్నీ వెంటనే ఎల్ వి ప్రసాద్ హాస్పిటల్ కి సమాచారం ఇవ్వడం ద్వారా ఐ బాల్ కలెక్షన్ టెక్నిషియన్ ప్రదీప్ వచ్చి భూమయ్య రెండు నేత్రాలను సేకరించి ఎల్ వి ప్రసాద్ హాస్పిటల్ కి పంపించడం జరిగింది విషాద సమయంలో కూడా తమ తండ్రి నేత్రాలను దానం చేసి మరో ఇద్దరు చూపులేని అందులకు చూపును ప్రసాదించిన అల్లెంకి భూమయ్య కుమారులు అల్లెంకి శంకరయ్య, అల్లెంకి సత్యనారాయణ, అల్లెంకి వెంకటేశం, అల్లెంకి రాజేందర్ మరియు వారి కుటుంబ సభ్యులను లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి వారు అభినందించారు.

## కొఠారి సోదరుల త్యాగం వల్లే భవ్య మందిరం

**●విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి సత్యం**



పెద్దపల్లి టౌన్ నవంబర్ 05 అక్షరం న్యూస్

అయోధ్యలో భవ్య రామమందిర నిర్మాణం జరగాలనే సంకల్పంతో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉద్యమ ప్రస్థానం సాగించిన రాజేంద్ర కొఠారి,శరత్ కొఠారి సోదరుల ఆశయాలతో బజరంగదళ్ కార్యకర్తలు ముందుకు సాగాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి నాగులమల్యాల సత్యం పిలుపునిచ్చారు.వారి బలిదానాలను పురస్కరించుకొని బుధవారం హుతాత్మా దివాస్ చేపట్టారు.ఈ సందర్భంగా 15మంది బజరంగదళ్ కార్యకర్తలు రక్తనమూనాలు చేయించారు.అనంతరం సత్యం మాట్లాడుతూ అయోధ్యలో రామమందిర నిర్మాణాన్ని అడ్డుకోవడానికి అప్పటి సమాజవాది పార్టీ ముఖ్యమంత్రి ములాయంసింగ్ యాదవ్ కరసేవకులను చిత్రహింసలకు గురిచేశాడని,అనధికారిక కట్టడాలపై కాషాయజెండాను పాతిన కొఠారి సోదరులను అత్యంత దారుణంగా కాల్చి చంపించినాడని గుర్తు చేశారు. వారి ప్రాణత్యాగాల ఫలితంగా నేడు అయోధ్యలో భవ్య రామమందిర నిర్మాణ కలను సాకారం చేసుకున్నట్లు సత్యం తెలిపారు.అదేవిధంగా ఆపదలో రక్తం అవసరమున్నవారికి బజరంగదళ్ కార్యకర్తలు రక్తందాతలుగా సేవలందిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బజరంగదళ్ జిల్లా సహసంయోజకులు భూతగడ్డ రాజ్ కుమార్,జుంజుపల్లి దిలీప్,విశ్వహిందూ పరిషత్ ప్రఖండ సత్సంగ ప్రముఖ బొమ్మకంటి రవికుమార్,గిన్నె సతీష్,సాయికుమార్,మణి, చింటూ,అంజి తదితరులు పాల్గొన్నారు

## మార్వాడీ గో బ్యాక్ జెఎసి జిల్లా కన్వీనర్‌గా సతీష్

**కో కన్వీనర్ గా కల్లెపల్లి రవి.**


పెద్దపల్లి టౌన్ నవంబర్ 05 అక్షరం అక్షరం న్యూస్

మార్వాడీ గో బ్యాక్ జెఎసి పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గా పెద్దపల్లి పట్టణానికి పోలం సతీష్ యాదవ్, జిల్లా కో కన్వీనర్ గా పెద్దపల్లి మండలం రాఘవపూర్ కు చెందిన కల్లెపల్లి రవిని నియమించినట్లు రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి సురేందర్ సన్నీ తెలిపారు. ఈ మేరకు బుధవారం వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సన్నీ మాట్లాడుతూ గుజరాత్, రాజస్థాన్ నుండి వచ్చిన మార్వాడీలు స్థానికుల వ్యాపార, ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తున్నారని ధ్వజమెత్తారు. మార్వాడీల వల్ల రాష్ట్రంలో అనేక రంగాల్లో స్థానికులు ఉపాధి కోల్పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్వాడీల ఆగడాలను అడ్డుకుని స్థానికంగా ఉన్న వివిధ వర్గాల వారికి ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కాగా తమపై నమ్మకంతో జిల్లా కన్వీనర్, కో కన్వీనర్ గా నియమించిన సన్నీకి సతీష్, రవి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంద భాస్కర్ యాదవ్, గద్దల వినయ్ కుమార్, బొడ్డుపల్లి రామ్మూర్తి, అలువాల రాజేందర్, బొడ్డుపల్లి రమేష్, ఆరేపల్లి మనోజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు



## బీసీ సంపూర్ణ విప్లవానికి గౌడులు సహకరించాలి

**●రాష్ట్ర బహుజన సామాజిక ఉద్యమకారుడు తాడూరి శ్రీమన్నారాయణ**



పెద్దపల్లి టౌన్ నవంబర్ 05 అక్షరం న్యూస్

తెలంగాణ రాష్ట్రంలో బీసీ సంపూర్ణ విప్లవానికి గౌడ సామాజిక వర్గం తప్పనిసరిగా సహకరించాలని రాష్ట్ర బహుజన సామాజిక ఉద్యమకారుడు తాడూరి శ్రీమన్నారాయణ పిలుపునిచ్చారు.బుధవారం పెద్దపల్లి లో జరిగిన సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంక్షేమ సంఘం సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్ల సాధనలో గౌడ సామాజిక వర్గం భాగస్వామ్యం కావాలని కోరారు.ఇతర బీసీ కుల సమూహాలను కలుపుకొని,ఈ బీసీ విప్లవాన్ని పల్లె నుంచి పట్నం దాకా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.చారిత్రక వీరుడు సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తిని అందిపుచ్చుకొని,బీసీ రాజ్యాధికార సాధన దిశగా అందరూ ముందుకు రావాలని శ్రీమన్నారాయణ ఉద్ఘాటించారు. సాంఘిక న్యాయం,సామాజిక సమానత్వం సాధించడమే లక్ష్యంగా బీసీ సంపూర్ణ విప్లవానికి రాష్ట్ర జేఏసీ శ్రీకారం చుట్టిందని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు


## మల్లన్న ఆలయంలో కార్తీక పౌర్ణమి శోభ



ఓదెల పెద్దపల్లి నవంబర్ 05(అక్షరం న్యూస్)

ప్రముఖ శైవక్షేత్రం ఓదెల భ్రమరాంబ శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం బుధవారం భక్తులతో కిటకిటలాడింది కార్తీక పౌర్ణమి కావడంతో ఆలయానికి భక్తులు బారులు తీరారు.మల్లన్న ఆలయంలో కార్తీక మాసం శోభ : ప్రముఖ శైవక్షేత్రం ఓదెల మల్లికార్జున స్వామి ఆలయం బుధవారం భక్తులతో బారులు తీరారు బుధవారం కార్తీక పౌర్ణమి కావడంతో ఆలయానికి భక్తులు భారీగా చేరుకొని కార్తీక దీపాలను వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు అనంతరం భక్తులు సీతారాముల వారి దర్శనం మరియు బంగారు పోచమ్మ నల్ల పోచమ్మ దర్శించుకున్నారు. ఆలయ ఈవో బి సదయ్య ,ఆలయ సిబ్బంది,అర్చకులు,ఒగ్గు పూజారులు భక్తులకు సేవలందిచారు.

# వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవం



పెద్దపల్లి రూరల్ నవంబర్ 05 అక్షరం న్యూస్

పెద్దపల్లి మండలం దేవునిపల్లిలోని చారిత్రక శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వార్షిక కల్యాణ మహోత్సవం బుధవారం అత్యంత వైభవోపేతంగా, శోభాయమానంగా జరిగింది.ఈ కార్తీక పౌర్ణమి సందర్భంగా ఐదు రోజుల పాటు జరిగే వేడుకల్లో భాగంగా, బుధవారం స్వామివారి కల్యాణ మహోత్సవం నిర్వహించారు.వేద పండితుల మంత్రోచ్ఛారణలు మంగళవాయిద్యాల నడుమ ఆలయ ప్రాంగణంలో కల్యాణ వేదికను సర్వాంగ సుందరంగా అలంకరించారు. శాస్త్రోక్తంగా,సాంప్రదాయబద్ధంగా స్వామి,అమ్మవార్ల కల్యాణ వేడుకను కన్నుల పండువగా నిర్వహించారు. నవ దంపతులను తలదన్నే రీతిలో శ్రీలక్ష్మీనరసింహస్వామి మరియు అమ్మవారి దివ్య కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు వేలాదిగా తరలివచ్చారు.

### భక్తజన సందోహం రికార్డు స్థాయిలో హాజరు

తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండే కాక,పొరుగు జిల్లాలైన కరీంనగర్,జగిత్యాల, వరంగల్,ఆదిలాబాద్ తదితర ప్రాంతాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.ఈ ఏటా కనీవినీ ఎరుగని రీతిలో భక్తుల సంఖ్య అసాధారణంగా పెరగడంతో జాతర ప్రాంగణం కిక్కిరిసిపోయింది.భక్తులు ఉదయం నుంచే పట్టు వస్త్రాలు,పసుపు–కుంకుమ సారెతో తరలివచ్చి,క్యూలైన్లలో నిలబడి స్వామివారి దర్శనానికి, కల్యాణాన్ని తిలకించేందుకు వేచి ఉన్నారు.భక్తులు క్యూలైన్లలో క్రమశిక్షణతో నిలబడి,ఆలయ కమిటీకి సహకరించారు.స్వామివారి కల్యాణ ఘట్టాన్ని జనం కన్నులారా వీక్షించి, లక్ష్మీనరసింహస్వామి దివ్యానుగ్రహాన్ని పొంది తనివితీరారు.కల్యాణ ఘట్టం పూర్తయిన అనంతరం కూడా ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు క్యూలైన్లలో బారులు తీరడం,స్వామివారి పట్ల వారికున్న ప్రగాఢ భక్తిని చాటింది.అనేక మంది భక్తులు ఆలయ ప్రాంగణంలోనే మొక్కులు చెల్లించుకున్నారు.

### ఆలయ విశిష్టత స్వయంభువుగా వెలసిన క్షేత్రం

ఈ దేవునిపల్లి నరసింహస్వామి ఆలయం స్వయంభువుగా కొండపై వెలసిన అత్యంత చారిత్రక,శక్తివంతమైన క్షేత్రంగా ప్రసిద్ధి చెందింది.ఈ కొండగుహలో స్వామివారి నామాలు, పాదముద్రలు ఉన్నట్లు భక్తులు బలంగా విశ్వసిస్తారు.ఇక్కడ స్వామివారిని దర్శించుకుంటే కోరిన కోరికలు తీరుతాయని, సకల దోషాలు నివారించబడతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. మహా విష్ణువు అంశగా భావించే ఈ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి సందర్భంగా ఐదు రోజుల వేడుకల్లో అత్యంత వైభవంగా నిర్వహిస్తారు.

### బందోబస్తు, పర్యవేక్షణ పటిష్ట ఏర్పాట్లు

భారీగా తరలివచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యాలు కలగకుండా ఆలయ అధికారులు,కమిటీ సభ్యులు విస్తృత ఏర్పాట్లు చేశారు.భద్రతా చర్యల్లో భాగంగా పెద్దపల్లి రూరల్ ఎస్సై బుద్దే మల్లేష్ ఆధ్వర్యంలో పోలీసు బృందం పటిష్ట బందోబస్తు నిర్వహించింది.రద్దీ నియంత్రణ, పార్కింగ్ వంటి అంశాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు.పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. పెద్దపల్లి డీసీపీ కరుణాకర్,సీఐలు ప్రవీణ్ కుమార్,అనిల్ కుమార్,ఇతర ఎస్సైలు స్వయంగా స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకోవడంతో పాటు, ఏర్పాట్లను పర్యవేక్షించి భక్తులకు అండగా నిలిచారు.ఆలయ కమిటీ తరపున భక్తులకు ఉచిత ప్రసాద వితరణ,తాగునీటి సౌకర్యాలను పెద్ద ఎత్తున కల్పించారు. పారిశుద్ధ్యం,వైద్య శిబిరాలను కూడా ఏర్పాటు చేసి భక్తుల సౌకర్యానికి పెద్దపీట వేశారు.

# మహిళ రక్షణ కై షీ టీమ్స్ ఎల్లప్పుడూ సిద్ధం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా



పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 4 అక్షరం న్యూస్‌బీ

మహిళలు, యువతులు ఎలాంటి సమస్యలు ఉన్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చునని, మహిళల రక్షణ కోసమే షీ టీమ్స్ పనిచేస్తున్నట్లు రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ లో రెండు షీ టీం బృందాలు పని చేస్తున్నాయని షీ టీం ఆధ్వర్యంలో వివిధ ప్రదేశాలలో, స్కూల్స్ , కాలేజీ లలో ర్యాగింగ్/ఈవ్ టీజింగ్/పోక్సో/ గుడ్ టచ్ బ్యాడ్ టచ్/ఆత్మహత్యలు/డ్రగ్స్ /బాల్య వివాహాలు/వరకట్నం చట్టాలపై, నూతన మహిళా చట్టాలపై, డయాల్ 100, %ట–చాూఖీజు% యాప్ మహిళ భద్రత, రక్షణ చర్యలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తునట్లు తెలిపారు. టీమ్ సభ్యులు ప్రత్యక్షంగా ఫిర్యాదులు తీసుకుంటారని, ఆన్లైన్, %ాు= ఏశీసవ%, వాట్సప్ ద్వారా కూడా స్వీకరిస్తారని తెలిపారు. మహిళలు, బాలికలపై ఆన్లైన్లో అసభ్యకర పోస్టులు పెట్టే వారు, సైబర్ నేరగాళ్లపై కూడా సైబర్, షీ టీమ్ సమన్వయంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని చెప్పారు. మహిళలు బాలికలు విద్యార్థులు షీ టీం సేవలు ఉపయోగించుకోవాలని సూచించారు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. ఎవరైనా వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన, అసభ్యకరంగా ప్రవర్తించిన, మాట్లాడిన విద్యార్థినిలు, మహిళలు అత్యవసర పరిస్థితులలో రామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీం నెంబర్ 6303923700, పెద్దపల్లి జోన్ షీ టీమ్ నెంబర్ 8712659386 మంచిర్యాల జోన్ షీ టీమ్ నెంబర్ 8712659386 కి కాల్ చేసి, వాట్సాప్ ద్వారా సందేశం పంపించి లేదా డయల్ 100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సీపీ సూచించారు.

అక్టోబర్ – 2025 నెలలో రామగుండం కమిషనరేట్ షీ టీమ్స్ కార్యకలాపాల వివరాలు:షీ టీమ్ కు అందిన మొత్తం ఫిర్యాదులు – 69వీటిలో 12 ఫిర్యాదులు నేరుగా షీ టీమ్స్ రామగుండం కార్యాలయాలకు (పెద్దపల్లి జిల్లా % డ% మంచిర్యాల జిల్లా) అందాయి.57 కేసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిన (ఫిర్యాదులు – 12, రెడ్ హ్యాండెడ్ – 57)ఈ 12 ఫిర్యాదులలో నమోదు చేసినవి %– 04%చిన్న కేసులు) – 03%కౌన్సిలింగ్ ఇచ్చినవి – 01

కౌన్సిలింగ్ నిర్వహించి హెచ్చరించి విడిచిపెట్టినవి 02, సంబంధిత పోలీస్ స్టేషన్‌కి పంపినవి %–% 01, విచారణలో ఉన్నవి %– 01%షీ టీమ్స్ పెద్దపల్లి , మంచిర్యాల జోన్ లలో పబ్లిక్ ప్రదేశాలు, పార్కులు, షాపింగ్ మాల్ ప్రాంతాల్లో డేకాయ్ ఆపరేషన్స్ నిర్వహించి, మొత్తం 60 మంది నిందితులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని, వారిపై పెట్టి కేసులు నమోదు చేసి, కౌన్సిలింగ్ ఇవ్వడం, తల్లిదండ్రుల సమక్షంలో హెచ్చరించడం జరిగింది.ఈ 57 రెడ్ హ్యాండెడ్ కేసుల్లో:పెట్టి కేసులు %– 06%కౌన్సిలింగ్ %– 08%హెచ్చరించి పంపించిన వారు %– 43%అక్టోబర్ – నెలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమాలుపెద్దపల్లి జోన్ %– 28%మంచిర్యాల జోన్ %– 25%మొత్తం %– 53%అక్టోబర్ – నెలలో సందర్శించిన హాట్ స్పాట్ ప్రాంతాలుపెద్దపల్లి జోన్ %– 117%మంచిర్యాల జోన్ %– 126%మొత్తం %– 243

## చాతకొండ 1 పల్లె దవాఖానను సందర్శించిన సిఆర్ఎం సభ్యులు

### పల్లె దవాఖానలో అందుతున్న వైద్య సేవలను పరిశీలించిన సిఆర్ఎం సభ్యులు డాక్టర్ : గురుబిందర్ సింగ్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ లక్ష్మీదేవిపల్లి/ నవంబర్ 05/అక్షరం న్యూస్‌బీ సిఆర్ఎం బృందం నవంబర్ 3వ తేదీ నుండి 7వ తేదీ వరకు జిల్లాలోని వివిధ ప్రభుత్వ వైద్య సంస్థలను సందర్శించి, ఆరోగ్య సేవల అమలు స్థాయిని, సిబ్బంది పనితీరును, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను ప్రత్యక్షంగా పరిశీలించనుంది. ఇందులో భాగంగానే బుధవారం లక్ష్మీదేవిపల్లి మండలంలోని చాతకొండ 1 పల్లె దవాఖాన ను కేంద్ర ప్రభుత్వానికి చెందిన సిఆర్ఎం బృందం లోని డాక్టర్ గురుబిందర్ సింగ్ వారి సిబ్బందితో కలిసి సందర్శించారు. పల్లెదవాఖాన ను సందర్శించి అక్కడ అందుతున్న సేవలు సౌకర్యాలు సదుపాయాలు రోగులను అడిగి తెలుసుకున్నారు. ఏజెన్సీ ప్రాంతమైన చాతకొండ పరిధిలోని గిరిజనులకు ఆసుపత్రి సిబ్బంది అందిస్తున్న సేవలను చూసి వారిని ప్రశంసించారు. అనంతరం డాక్టర్ గురుబిందర్ సింగ్ ను వైద్య సిబ్బంది శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఎస్ జయలక్ష్మి జయలక్ష్మి, పిహెచ్.సి మెడికల్ ఆఫీసర్ స్వప్న, సీహెచ్ఓ సాయి రతన్ , ఎంఎల్హెచ్పి, ఏఎన్ఎం సునీత, ఆశా వర్కర్స్ మంద విజయ నిర్మల, వజ్జా ఈశ్వరి, కె ఆదిలక్ష్మి, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి దర్శించుకున్న జిల్లా కోర్టు పిపి

ఓదెల/పెద్దపల్లి నవంబర్ 05(అక్షరం న్యూస్) ఓదెల భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి నీ దర్శించుకున్న జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ డొంకెల రవి ఆలయానికి వచ్చిన పీపీకి ఆలయ అధికారులు సాధారణంగా ఆలయానికి ఆహ్వానించి ఆలయ అధికారులు ఆలయ ప్రధాన పూజారి డొంకల రవికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదములు అందించారు

కార్తీక పౌర్ణమి సందర్భంగా స్వామివారి దర్శనానికి వచ్చి కార్తిక పౌర్ణమి కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఎక్స్ పి డివిఎస్ మూర్తి మరియు అంబాల రాజు న్యాయవాది తో పాటు తదితరులు పాల్గొన్నారు



## పొత్క పల్లి రైల్వే స్టేషన్ అమృత్ భారత్ పథకంలో చేర్చాలి శనిగరపు రమేష్



ఓదెల పెద్దపల్లి నవంబర్ 05(అక్షరం న్యూస్) నవాబ్ కాలం నాటి పోత్కపల్లి రైల్వే స్టేషన్ అమృత్ భారత్ పథకంలో చేర్చాలనిబీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు. శనిగర రమేష్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ. నిజాం నవాబు ప్రభుత్వం ఉన్నప్పటినుండి ఈ రైల్వే స్టేషన్ ఉన్నదని. అప్పుడు చాలా బండ్లు బొగ్గు ద్వారానే నడిచేవని ఆ బొగ్గును కూడా ఇక్కడే ఇంజన్లు నింపుకునేవారని అదేవిధంగా ఎక్కడలేని విధంగా ఈ రైల్వే స్టేషన్ లోనే నీళ్లు కూడా ప్రతి రైలు ఇంజన్లు నింపుకునేదని ఆ కాలంలో ఇక్కడ లోడింగ్ అన్ లోడింగ్ పాయింట్ ఉండి అనేక రకముల సరుకులు ఎగుమతి దిగుమతులు జరిగేవి.. ఈ రైల్వే స్టేషన్ నుండి నాగపూర్ కి మిర్చి ఎగుమతి జరిగేది అని. మరియు బొగ్గు తో నడిచే ఇంజన్ కు నీటి వసతి కలిగి ఉండేది.జమ్మికుంట మరియు పెద్దపల్లి స్టేషన్లో కూడా ఈ సౌకర్యం లేకుండే..పొత్క పల్లి రైల్వే స్టేషన్ దాదాపు 30 గ్రామాలకు అనుకూలంగా ఉంది.వీణవంక మండల ప్రజలు కాల్వ శ్రీరాంపూర్ మండల ప్రజలు సుల్తానాబాద్ మండలంలోని కొన్ని గ్రామాలు పొత్కపల్లి నుండి రాకపోకలు సాగిస్తుంటారు..వారంలో రెండు రోజులు నడిచే దేవాలయం పేరు చెప్పి ఈ రైల్వే స్టేషన్ ను నిర్వీర్యం చేస్తామంటే ఉరుకునే ప్రసక్తే లేదు రైల్వే అధికారులు గతాన్ని ఆలోచించి భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని సమగ్ర విచారణ జరిపి ఈ రైల్వేస్టేషన్ ను అమృత్ భారత్ పథకం చేర్చి స్టేషన్ ను అభివృద్ధి చేయాలని ఈ రైల్వే స్టేషన్ సమీపంలోనే పోలీస్ స్టేషన్ జాతీయ బ్యాంకులు సింగిల్ విండో బ్యాంక్ గోదాం పోస్టాపీస్ అనేక గ్రామాలకు రహదారులు అన్ని సౌకర్యాలు కలవు కనుక తప్పకుండా రైల్వే ఉన్నతాధికారులు స్పందించి రైల్ స్టేషన్ ను సందర్శించి పొత్కపల్లి రైల్వేస్టేషన్ ను అభివృద్ధి చేయాలని పోత్క పల్లి గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు...

## ఆమె నేత్రాలు సజీవం



ఓదెల పెద్దపల్లి నవంబర్ 05 (అక్షరం న్యూస్) మృతరాలు బుద్దే కనకమ్మ నేత్రాలు సజీవం తను చనిపోయిన తన నేత్రాలు సజీవంగా ఉంచిన వైద్యులు వివరాలకు వెళ్తే

ఓదెల గ్రామానికి చెందినచెందిన బుద్ధి కనకమ్మ అనారోగ్యంతో మృతి చెందింది ఈ విషయంపై సదా ఆశయ ఫౌండేషన్ సభ్యులు నేత్రదానం చేసేందుకు కుటుంబ సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు అనంతరం ఆమె నేత్రాలను టెక్నీషియన్ ఎల్వీ ప్రసాద్ హాస్పిటల్ గాజుల సతీష్ ఆధ్వర్యంలో నేత్రాలను సేకరించి హైదరాబాద్ హై బ్యాంకు పంపారు అనంతరం సదా ఆశయ ఫౌండేషన్ సభ్యులు భీష్మ చారి మాట్లాడుతూ మృతురాలునేత్రదానం చేసి ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుటుంబం అభినందనలు తెలిపారు మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మరియు సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు. తోపాటు కుటుంబ సభ్యులను అభినందించారు

## కార్తీక పౌర్ణమి సందర్భంగా శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు



ఓదెల/పెద్దపల్లి నవంబర్ 05

(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని మల్లికార్జున స్వామి ఆలయంలో మరియు గుంపుల రామభద్ర ఆలయంలో మడక శివాలయంలో పోత్కపల్లి శివాలయం తోపాటు వివిధ గ్రామాల శివాలయాలలో బుధవారం కార్తీకమాసం కావడంతో భక్తులు మంగళహారతులతో ఆలయానికి చేరుకొని కార్తీకమాసం దీపాలను వెలిగించి మొక్కులను చెల్లించుకున్నారు ఆలయాలలో భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించిన అధికారులు

## హుజురాబాద్ కోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూతల శ్రీనివాస్ ఘన సన్మానం

కరీంనగర్/ జమ్మికుంట/ నవంబర్ 05/అక్షరం న్యూస్:

జమ్మికుంట పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది అయినా నూతల శ్రీనివాస్ బిజెపి నాయకులు హుజురాబాద్ కోర్టు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా జమ్మికుంట పట్టణ చర్మకారుల సంఘం అధ్యక్షుడు మోత స్వామి , ఉపాధ్యక్షుడు మారపల్లి పోశెట్టి కొమరయ్య, గడ్డం సుదర్శన్, ఇమ్మడి రాజు, శనిగరపు సంపత్ ,శనిగరపు శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు దాసరి రామస్వామి, న్యాయవాది నూతల శ్రీనివాస్ ని ఘనంగా సన్మానించారు.



## కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి భక్తులకు ప్రసాదాలను అందజేసిన ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు



కరీంనగర్/ఇల్లందకుంట/నవంబర్ 05/అక్షరం న్యూస్:

ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ శివునికి, విష్ణువు కు ప్రీతికరమైన రోజు కావున ఈ కార్తిక దీపాలను వెలిగించడం వల్ల తెలిసి తెలియక చేసిన తప్పులు హరిస్తాయని ఈ పండుగను శుభదినంగా జరుపుకుంటాం అలాంటి ఈ వెలుగు దివ్వెల కార్తీక పౌర్ణమి మీ ఇంటి లోగిళ్ళని కార్తీక దీపపు కాంతులతో వెలుగు నింపాలని ఆనంద కాంతులు ప్రతి కుటుంబం, ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలని ప్రజలందరికీ కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. . ఈ కార్యక్రమంలో ఈవో కంది సుధాకర్ , ధర్మకర్త రామ్ రెడ్డి, ఆలయ అర్చకులు వంశీదరాచార్యులు, నవీన్ ఆలయ అధికారులు మోహన్, మల్లారెడ్డి, గుణసాగర్,రమేష్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అకాల వర్షం కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### బిజెపి నాయకులు



కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 05/అక్షరం న్యూస్:

జమ్మికుంట పట్టణంలోని ఆబాది జమ్మికుంట , కేశవపురం, జమ్మికుంట పట్టణంలోని వరి పంటలు మంగళవారం రోజున కురిసిన వర్షానికి కింద పడ్డాయని వాటిని బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో పరిశీలించిన అనంతరం పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, ఆకుల రాజేందర్ నాయకులు మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఉన్నారు. గత వారంలో భారీ తుఫాను సంభవించి రైతులను నట్టేట ముంచిందని అది మరవక ముందే మంగళవారం రోజున భారీ వర్షం కారణంగా నీటిలో మునిగిన వరి పంట మొత్తం ఎర్రబడి రంగు మారింది, నీటిలో మునిగిన వడ్లు మొలకెత్తి రైతులు నష్టపోతున్నా, ప్రభుత్వాధికారులు, మండల వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించడం లేదు, వెంటనే నష్టపోయిన పంటల వివరాలు సేకరించి ప్రభుత్వం ద్వారా రైతులకు ఎకరాకు మూప్పై (30,000) వేల రూపాయలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు పోనగంటి రవికుమార్ (పిజెఆర్) కైలాసకొటి గణేష్, బురుగుపల్లి రాము, రాచపల్లి ప్రశాంత్,, ముకుంద సుధాకర్, అప్పాల రవిందర్, మాదరి శంకర్, విజయ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రగతి నగర్ శివాలయం భక్తులతో కిటకిటలాడింది

- ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న స్పెషల్ జ్యూడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ : మెండు రాజమల్లు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 05/ అక్షరం న్యూస్‌బీ

కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రగతి నగర్ శివాలయం భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చి శివుడిని దర్శించుకున్నారు. కార్తీక మాసంలో శివారాధనకు ఉన్న ప్రాధాన్యం దృష్ట్యా కుటుంబ సమేతంగా భక్తులు హాజరై ప్రత్యేక పూజలు, అభిషేకాలు, దీపారాధనలు నిర్వహించారు. ఆలయ పరిసరాల్లో దీపాలంకరణలు, పుష్పాలతో శివాలయం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. భక్తుల సౌకర్యార్థం దేవస్థాన కమిటీ నీటి, కూర్చునే సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు చేసింది. సాయంత్రం నిర్వహించిన పౌర్ణమి దీపోత్సవం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని శివాలయంలో దీపార్చన చేశారు. భక్తుల ఉత్సాహంతో ప్రగతి నగర్ ప్రాంతం అంతా భక్తిమయంగా మారిపోయింది.ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న స్పెషల్ జ్యూడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ : మెండు రాజమల్లుకార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రగతినగర్ శివాలయంలో బుధవారం కొత్తగూడెం స్పెషల్ జ్యూడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు, కొత్తగూడెం 3 టౌన్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్, ఏ.ఎస్.ఐ. బి.వి.ఆర్.రఘు ,పిసి భూక్యా జయాత్ర%శీ%, మద్దినేని వెంకటేశ్వర్లు,చౌరంగి శ్రీనివాస్, జడల కోటేశ్వరరావు లకు ఆలయ పూజారి కొండవీటి దత్తాత్రేయ శర్మ ఆశీర్వచనములు అందజేశారు.

# జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేస్తున్న ఏకైక జాతీయ సంఘం ఐ ఎఫ్ బ్ల్యూజే

- టిడబ్ల్యూజేఎఫ్ హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు
- సొడమల్ల. యోహన్
- ఘనంగా ఐఎఫ్ డబ్ల్యూ జె 75 వజ్రోత్సవ సంబరాలు.



కరీంనగర్/ జమ్మికుంట/ నవంబర్ 05/అక్షరం న్యూస్:

జర్నలిస్టుల సమస్యల పట్ల జాతీయ వ్యాప్తంగా 75 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న ఏకైక జాతీయ జర్నలిస్టు సంఘం ఐఎఫ్ డబ్ల్యూ జె అని నియోజకవర్గ అధ్యక్షులు సొడమల్ల యోహన్ అన్నారు. బుధవారం రోజున తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని ఫెడరేషన్ కార్యాలయంలో ఐ ఎఫ్ డబ్ల్యూ జే 75వ వజ్రోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షులు యోహన్ మాట్లాడుతూ దేశంలోనే ఐ ఎఫ్ డబ్ల్యూ జె తొలి జర్నలిస్ట్ యూనియన్ అని 1950 అక్టోబర్ 28 తేదీన ట్రేడ్ యూనియన్ గా ఏర్పడిందని, అప్పటినుండి జర్నలిస్టుల సమస్యల పైన ఎప్పటికప్పుడు ఉద్యమాలు చేస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో ఫెడరేషన్ ముందుంది అన్నారు. దేశవ్యాప్తంగా 30 వేల పైగా జర్నలిస్టు సభ్యులుగా ఉన్నారని, దేశంలోని 28 రాష్ట్రాలతో పాటు శ్రీలంక, నేపాల్, భూటాన్, లోని జర్నలిస్టు సంఘాలతో సంబంధాలు కలిగి జర్నలిస్టుల సమస్యల పైన అంతర్జాతీయ స్థాయిలో కూడా చేస్తుందని అన్నారు. జర్నలిస్టుల శ్రేయస్సు కోసం ఐ ఎఫ్ డబ్ల్యూ జె కొన్ని ప్రధాన డిమాండ్ లను ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొస్తుంది అన్నారు. అందులో ముఖ్యంగా జర్నలిస్ట్ ప్రొడక్షన్ యాక్ట్ తక్షణ అమలు చేయాలని, జర్నలిస్టులకు అవసరమైన సంక్షేమ పథకాలు అమలు చేయాలని, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ పథకం అమలు చేయాలని, దేశవ్యాప్తంగా కొనసాగిస్తూ కనీస వేతనం కోసం వేజ్ బోర్డ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి ఏ బూ సి సంపత్, జిల్లా నాయకులు అరికిల భానుచందర్ , ఎండి ఖాజా ఖాన్, తోడేటి ఎల్లస్వామి, కందుకూరి రాజు, రచ్చ రవి కృష్ణ, కండెం వంశీ, పెద్ది సంతోష్, తదితరులు పాల్గొన్నారు.


## జమ్మికుంట పట్టణంలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న సోమ సారయ్య ను అరెస్ట్ చేసిన పోలీసులు




కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 05/అక్షర న్యూస్:

జమ్మికుంట పట్టణానికి చెందిన సోమ సారయ్య అనే వ్యక్తి వరుస దొంగతనాలతో జమ్మికుంట మండల ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి తప్పించుకొని తిరుగుతున్న సారయ్యను చేకచక్యంగా వ్యవహరించి పట్టుకున్న పోలీసులు. వివరాల్లోకి వెళితే జమ్మికుంట పట్టణం హౌసింగ్ బోర్డ్ కు చెందిన సోమ సారయ్య 2010 సంవత్సరంలో తన భార్య సోమ సత్తెమ్మ హత్య చేసిన కేసులో జీవిత ఖైదు పడింది. సుమారు 15 సంవత్సరాలు జైల్లో శిక్ష అనుభవించే క్రమంలో మరి కొంతమంది దొంగలతో పరిచయమే ఏర్పడింది. బయటకు వచ్చిన తర్వాత ఒక ఆటో కొని నడపడం ప్రారంభించాడు. ఆటో తో వచ్చే డబ్బులు తన వ్యసనాలకు సరిపోకపోవడంతో, అక్రమంగా పెద్ద మొత్తంలో సులువుగా డబ్బు సంపాదించాలని అనే దురాలోచనతో ఆటోలో ఎల్లప్పుడూ ఒక గడ్డపారం ఉంచుకొని రాత్రి సమయాల్లో షాపులో లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడ్డాడు. సదరు దొంగను జమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్ లో హుజురాబాద్ ఏసిపి మాధవి మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఏసీపీ మాధవి మాట్లాడుతూ..మే నెలలో జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారం గ్రామంలో తాళం వేసిన ఇంటిలో ప్రవేశించి ఇంటి లోపల ఉన్న బీరువా తాళం విరగొట్టి పావు తలం బంగారం సుమారు 20 వేల విలువ కలిగిన బంగారాన్ని దొంగలించాడని, అలాగే జులై నెలలో కళ్యాణ్ జువెలర్స్ షాపు షట్టర్ తాళం విరగొట్టి అందులో ప్రవేశించి రెండు తులాల బంగారం రెండు కిలోల వెండి దొంగతనం చేశాడని ఆ బంగారాన్ని జమ్మికుంట రైల్వే స్టేషన్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి అమ్మి సొమ్మును ఖర్చు చేసుకున్నాడు వెండి వస్తువులు కొంత భాగాన్ని హన్మకొండలో అమ్మి మిగతా వాటిని తన వద్ద ఉంచుకున్నట్టు ఒప్పుకున్నాడని తెలిపారు. ఇలా పట్టణంలో పలు ప్రాంతాల్లో ఇంకా మూడు దొంగతనాలు ఇల్లందకుంట మండలంలో రెండు దొంగతనాలు అనగా మొత్తం ఐదు దొంగతనాలు చేసినట్టు ఒప్పుకున్నట్టు ఏసిపి మాధవి తెలిపారు. పోలీసు వారు నేరస్తుడు నుండి 1.5 కిలోల వెండి, ఐదు గ్రాముల బంగారం, 38,500 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇతడి పై రౌడీ షీట్ ఓపెన్ చేస్తున్నట్టు తెలిపారు. ఇంత కరుడుగట్టిన దొంగను చాకచక్యంగా పట్టుకున్న జమ్మికుంట పోలీసు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. కానిస్టేబుళ్లు రాజీవ్, రవి లకు ఏసిపి రివార్డు అందించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్, ఎస్సైలు సతీష్, నాగరాజు, రైటర్ యాకూబ్, జలంధర్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## పెద్దిలో చికిరి చికిరి స్టెప్పులు




రామ్ చరణ్ బుచ్చిబాబు సానా కాంబోలో వస్తున్న పెద్ది సినిమాపై ప్రపంచ వ్యాప్తంగా భారీ అంచనాలు ఉన్న విషయం తెలిసిందే. జాన్వీ కథానాయిక కాగా ఆస్కార్ విన్నర్ రెహామాన్ సంగీతం అందిస్తున్నాడు. అయితే.. ఈ సినిమా నుంచి అప్డేట్ ఎప్పుడు వస్తుందా అని మెగా అభిమానులు వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే వచ్చిన ఫస్ట్ షాట్ వీడియో ప్రపంచ వ్యాప్తంగా తెగ వైరల్ అయింది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శర వేగంగా జరుగుతుండగా ఇటీవలే శ్రీలంకలో ఓ పాట సైతం చిత్రీకరణ పూర్తి చేసుకుని టీం తిరిగి వచ్చింది. వచ్చే మార్చిలో ఈ మూవీ ప్రేక్షకులకు ఎదుటకు రానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ఈ చిత్రం నుంచి ఒక్కొక్కటిగా అప్డేట్ ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. తాజాగా ఈ సినిమా నుంచి పాట రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించిన డైరెక్టర్ బుచ్చి బాబు సానా పాటకు సంబంధించి బుధవారం చిన్న గ్లిమ్స్ రిలీజ్ చేసి నవంబర్ 7, శుక్రవారం రోజున పూర్తి పాటను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఇందుకోసం బుచ్చిబాబు ఏకంగా ఈ సినిమా సంగీత దర్శకుడు రెహామాన్ నే రంగంలోకి దింపాడు. ఆయనతో తన ఫస్ట్ ఇంటరాక్షన్ గురించి వివరించి చివరకు ఈ సినిమా సాంగ్ సిట్యూవేషన్ చెప్పి ఓ ట్యూన్ అడగడం అయన వెంటనే చికిరి చికిరి అంటూ ఓ ట్యూన్ ఇవ్వడం అంతా చకచకా జరిగిపోయినట్లు చూపించారు. చివర్లో పాట ట్యూన్‌కు తగ్గట్టు రామ్‌చరణ్ వేసిన స్టెప్స్ ను సైతం చూపించి ఒక్క సారిగా పాటపై హైప్ పెంచేశారు. ఈ వీడియో బయటకు వచ్చిన క్షణాల్లోనే రామ్ చరణ్ హుక్ స్టెప్ సోషల్ మీడియాను కమ్మేసింది. రామ్ చరణ్ , మెగా అభిమానులే కాక చాలామంది నెటిజన్లు సైతం ఈ వీడియోకు, ఆ స్టెప్పులకు ఫిదా అవుతున్నారు. రానున్న నెలరోజులు ఈ పాట ఇంటర్నెట్‌ను షేక్ చేస్తుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఎక్కడ చూసినా రామ్ చరణ్ స్టెప్పులే దర్శణమివడం గ్యారంటీ.

## అనగనగా ఒక రాజులో పాట పాడిన నవీన్

మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమా తర్వాత జాతి రత్నాలు ఫేం నవీన్ పొలిశెట్టి నటిస్తోన్న చిత్రం అనగనగా ఒక రాజు. ఈ మూవీ నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన ప్రీ వెడ్డింగ్ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఈ సినిమాను జనవరి 14న సంక్రాంతి కానుకగా విడుదల చేయనున్నారు. మ్యాడ్ ఫేం కళ్యాణ్ శంకర్ ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేయాల్సి ఉండగా.. మారి చేతుల్లోకి వెళ్లింది. ఈ సినిమా కోసం నవీన్ పొలిశెట్టి సింగర్‌గా మారిపోయాడన్న వార్త మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేస్తుంది. తాజా సమాచారం ప్రకారం నవీన్ పొలిశెట్టి పాడిన ఈ పాట నవంబర్ మూడో వారంలో లాంచ్ కానుంది. ఇప్పటిదాకా విడుదల చేసిన ప్రమోషనల్ కంటెంట్ కామిక్ టచ్‌తో సాగుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. ఇప్పటికే లాంచ్ చేసిన పోస్టర్‌లో నవీన్ పొలిశెట్టి లుంగీ, బనియన్ వేసుకుని, మెడలో రుమాలు వేసుకొని రాయల్ ఎన్‌ఫీల్డ్ బైకుపై వెళ్తూ క్యూరియాసిటీ పెంచుతున్నాడు. సితార ఎంటర్‌టైన్ మెంట్స్ నిర్మిస్తున్న ఈ మూవీలో ఈ చిత్రంలో మీనాక్షిచౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో వస్తోన్న ఈ చిత్రాన్ని ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ కో ప్రొడ్యూస్ చేస్తుంది. ఈ చిత్రానికి మిక్కీ జే మేయర్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు. రాజుగారి పెళ్లి విందులో చమ్మక్ చంద్ర అరేయ్ ఇది రాజుగారి పెళ్లి.. గెస్టులందరికీ గోల్డ్ ప్లేట్స్ మాత్రమే పెట్టండి.. అంటూ చెప్పే డైలాగ్స్‌తో మొదలైంది ప్రీ వెడ్డింగ్ వీడియో. అతిథుల్లో ఓ వ్యక్తి ఏంటండి వీళ్లు ప్లేటు గోల్డ్.. స్వీటు గోల్డ్ అంటున్నారు.. ఇదేమైనా మలబార్ గోల్డ్ వాళ్ల పెళ్లా అని అడుగుతుంటే.. మరో వ్యక్తి ఏవండి ఇది మా రాజుగారి పెళ్లండి అని అంటున్నాడు. నవీన్ పొలిశెట్టి ముఖేశ్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ వెడ్డింగ్ క్యాసెట్ చూస్తూ.. ముఖేశ్ అంబానీకి ఫోన్ చేసి.. ముఖేశ్ మామయ్యా ఈవెంట్‌కు వచ్చిన సెలబ్రిటీల ఫోన్ నంబర్లు పెట్టు చెబుతా.. ఈ ఇయర్ అంతా అంబానీ పెళ్లి.. వచ్చే ఏడాదంతా రాజుగారి పెళ్లి అంటున్నాడు. జాతి రత్నాలు హీరో స్టైల్ ఆఫ్ హ్యూమర్ టచ్‌తో సాగుతున్న వీడియో సినిమాపై హైప్ క్రియేట్ చేస్తోంది.

# మగాళ్లకు కూడా పీరియడ్స్ వస్తే బాధ తెలుస్తుంది

టీవీ షోలో రష్మిక మందన్న సంచలన కామెంట్స్

ఈ ఏడాది ఇండియన్ సినీ పరిశ్రమలో రష్మిక మందన్నా సందడి ఎక్కువగా కనిపిస్తోంది. నెల, రెండు నెలల గ్యాప్‌లో ఓ సినిమా విడుదల చేస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది. ఇప్పటివరకు ఆమె నటించిన నాలుగు సినిమాలు థియేటర్లలో విడుదలై మంచి విజయాన్ని సాధించాయి. గత ఏడాది డిసెంబర్‌లో విడుదలైన 'పుష్ప 2' తో రష్మిక తన సత్తా చాటుకోగా, ఈ ఏడాది 'ఛావా', 'సికందర్', 'కుబేర', 'థామా' చిత్రాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇప్పుడు రష్మిక నటించిన తాజా చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్' ఈ నెల 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో రష్మిక పలు ప్రమోషనల్ కార్యక్రమాల్లో బిజీగా ఉంది. షోలు, ఇంటర్వ్యూలలో పాల్గొంటూ అభిమానులను అలరిస్తోంది. తాజాగా ఆమె జగపతిబాబు హోస్ట్‌గా రన్ అవుతున్న 'జయమ్ము నిశ్చయమ్మురా' టాక్ షోలో పాల్గొని సందడి చేసింది. ఈ సందర్భంగా రష్మిక తన చిన్ననాటి అనుభవాలను పంచుకుంటూ, స్కూల్ రోజుల్లో జరిగిన ఒక సంఘటనను గుర్తుచేసింది. జగపతిబాబు అడిగిన ప్రశ్నలకు రష్మిక ఇచ్చిన సరదా సమాధానాలు ప్రేక్షకులను అలరించాయి. అంతేకాకుండా, షోలో రష్మిక మహిళలకు సంబంధించిన సమస్యలపై మాట్లాడింది. 'మగాళ్లకు కూడా పీరియడ్స్ వస్తే బాగుండని అనిపించింది. ఆ సమయంలో మహిళలు ఎదుర్కొనే నొప్పి, బాధ ఎలా ఉంటుందో అబ్బాయిలు కూడా అనుభవిస్తే వారికి అర్థం అవుతుందని చెప్పి అందర్నీ ఆకట్టుకుంది. ఆమె మాటలకు జగపతిబాబు, ఆడియెన్స్ ఇద్దరూ చప్పట్లు కొట్టారు. ఇక రష్మిక నటించిన 'ది గర్ల్ ఫ్రెండ్' ఒక ఇంటెన్స్ లవ్ స్టోరీగా తెరకెక్కింది. దీక్షిత్ శెట్టి హీరోగా నటించిన ఈ చిత్రానికి రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించగా, ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహరించారు. గీతా ఆర్ట్స్ సమర్పణలో రూపొందిన ఈ చిత్రంలో ప్రేమకథలోని కొత్త కోణాన్ని చూపించబోతున్నట్లు దర్శకుడు తెలిపారు. ఈ సినిమా చూసిన తర్వాత అమ్మాయిలు తమ లవర్స్ గురించి ఆలోచించేలా ఉంటుందని ఆయన చెప్పడం విశేషం. ప్రస్తుతం రష్మిక మందన్నా 'మైసా' అనే లేడీ ఓరియెంటెడ్ మూవీలో నటిస్తోంది. అదనంగా బాలీవుడ్‌లో ఒక కొత్త ప్రాజెక్ట్‌లోనూ భాగమవుతోంది. అంతేకాకుండా విజయ్ దేవరకొండతో కలిసి రాహుల్ సాంక్రిత్యాన్ దర్శకత్వంలో ఒక పీరియాడిక్ యాక్షన్ ఎంట్టంల్గ÷నర్‌లో నటిస్తోంది. పలు క్రేజీ ప్రాజెక్టులపై చర్చలు కొనసాగుతున్నాయని సినీ వర్గాల సమాచారం.

## బోర్డర్-2 నుంచి వరుణ్ ధావన్ లుక్ విడుదల



వరుస సినిమాలతో సూపర్ హిట్లు అందుకున్న బాలీవుడ్ నటుడు సన్నీడియోల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం బోర్డర్ 2. ఈ సినిమాకు సినిమాకు అనురాగ్‌సింగ్ దర్శకత్వం వహించనుండగా.. భూషణ్‌కుమార్, కృష్ణన్ కుమార్ ?, జేపీదత్తా, నిధిదత్తా కలిసి నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో వరుణ్ ధావన్, దిలిజిత్ దోసాంజే, అహాన్ శెట్టి, సోనమ్ బజ్వా తదితరులు కీలక పాత్రల్లో నటించబోతున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం వచ్చే ఏడాది జనవరి 22న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ మూవీ నుంచి చిత్రబృందం తాజాగా వరుణ్ ధావన్ ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. వరుణ్ ధావన్ ఇందులో హోషియర్ సింగ్ దాహియా అనే పాత్రలో కనిపించబోతుండగా ఈ ఫస్ట్ లుక్‌లో వరుణ్ ధావన్ గన్ పట్టుకుని శత్రువులను కాల్చుతున్నట్లు కనిపిస్తుంది.

## మోహన్ లాల్ తనయుడు ప్రణవ్ లాల్ మూవీ డిఎస్ ఈరే



మలయాళ స్టార్ నటుడు మోహన్‌లాల్ కొడుకు ప్రణవ్ లాల్ చాలా రోజుల తర్వాత నటిస్తున్న తాజా చిత్రం 'డీయస్ ఈరే'. ఈ సినిమాకు బ్రహ్మయుగం దర్శకుడు రాహుల్ సదశివన్ దర్శకత్వం వహించగా మలయాళంలో ఈ చిత్రం అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు ఇదే చిత్రం తెలుగులో నవంబర్ 07న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.

# రంజీ ట్రోఫీలో వైభవ్ సూర్యవంశీకి చేదు అనుభవం



రంజీ ట్రోఫీ 2025-26లో బీహార్ తరఫున ఆడుతున్న కేవలం 14 ఏళ్ల యువ బ్యాట్స్‌మెన్ వైభవ్ సూర్యవంశీ తుఫాన్ ఇన్నింగ్స్‌తో ఒక్కసారిగా దేశ దృష్టిని ఆకర్షించాడు. మేఘాలయతో జరిగిన మ్యాచ్‌లో రెడ్ బాల్ (టెస్ట్ ఫార్మాట్) క్రికెట్‌ను తలదన్నేలా టీ20 స్టైల్‌లో బ్యాటింగ్ చేసిన వైభవ్, కేవలం 67 బంతుల్లో 97 పరుగులు చేసి సంచలనం సృష్టించాడు. అయితే, ఈ అద్భుతమైన ప్రదర్శన చేసినప్పటికీ, ఫస్ట్‌క్లాస్ క్రికెట్ చరిత్రలో అత్యంత పిన్న వయస్కుడైన సెంచరీ రికార్డును నెలకొల్పే సువర్ణావకాశాన్ని కేవలం 7 పరుగుల తేడాతో కోల్పోయి నిరాశ చెందాడు. బీహార్‌కు చెందిన 14 ఏళ్ల యువ బ్యాట్స్‌మెన్ వైభవ్ సూర్యవంశీ, మేఘాలయతో జరిగిన రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో సంచలనాత్మక ఇన్నింగ్స్ ఆడాడు. వర్షం కారణంగా ఆలస్యమైన ఈ మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ కేవలం 67 బంతులు ఎదుర్కొని 97 పరుగుల విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. ఇందులో 9 ఫోర్లు, 4 సిక్సర్లు ఉన్నాయి. ఫోర్లు, సిక్సర్ల ద్వారానే ఆయన 60 పరుగులు సాధించాడు. ఈ మ్యాచ్‌లో గనుక వైభవ్ సెంచరీ పూర్తి చేసి ఉంటే, ఫస్ట్‌క్లాస్ క్రికెట్ చరిత్రలో సెంచరీ సాధించిన అత్యంత పిన్న వయస్కుడైన భారత క్రికెటర్‌గా నిలిచి ఉండేవాడు. కేవలం 7 పరుగుల తేడాతో ఈ చారిత్రక రికార్డును సాధించే అవకాశాన్ని కోల్పోయాడు. పాట్నా గ్రౌండ్‌లో జరిగిన ఈ రంజీ మ్యాచ్‌పై భారీగా వర్ష ప్రభావం పడింది. నాలుగు రోజుల్లో మొదటి ఇన్నింగ్స్ కూడా పూర్తి కాలేదు. మేఘాలయ తమ తొలి ఇన్నింగ్స్‌ను 408 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. మొత్తం 166 ఓవర్ల ఆట మాత్రమే సాధ్యమైంది. దీనికి సమాధానంగా బ్యాటింగ్‌కు దిగిన బీహార్, కేవలం 25 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 156 పరుగులు చేసింది. ఇందులో వైభవ్ సూర్యవంశీ చేసిన 97 పరుగులు ఉన్నాయి. మిగతా ఆటగాళ్లలో ఎవరూ 30 పరుగుల మార్కును కూడా చేరుకోలేదు. వైభవ్ అసాధారణ ప్రదర్శన ఈ ఇన్నింగ్స్‌లో ముఖ్యమైనది. రంజీ ట్రోఫీలో అద్భుత ప్రదర్శన తర్వాత వైభవ్ సూర్యవంశీకి భారత జట్టులో చోటు దక్కింది. వైభవ్ సూర్యవంశీ ఇటీవల రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ కోసం ప్రకటించిన భారత జట్టులో ఎంపికయ్యాడు. ఈ టోర్నమెంట్ నవంబర్ 14 నుంచి ప్రారంభమవుతుంది. వైభవ్ ఈ టోర్నమెంట్‌లో ఒమన్, యూఏఈ, పాకిస్తాన్-ఎ వంటి జట్లపై ఆడే అవకాశం ఉంది. ఈ జట్టుకు జితేష్ శర్మ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నారు. ఇందులో నెహాల్ వధేరా, రమన్ దీప్ సింగ్ వంటి ఆటగాళ్లు కూడా ఉన్నారు.

# అభిషేక్, గిల్‌పై యువరాజ్ సింగ్ ఫైర్



భిషేక్ శర్మ, శుభ్‌మాన్ గిల్ భారత క్రికెట్ భవిష్యత్తుగా మారిపోయారు. ఈ ఇద్దరు ఆటగాళ్లకు చాలా సారూప్యతలు ఉన్నాయి. ఒకటి వీరిద్దరు చిన్ననాటి స్నేహితులు కాగా, దాదాపు 13-14 సంవత్సరాల వయస్సు నుంచే కలిసి క్రికెట్ ఆడుతున్నారు. స్నేహితులుగా ఉండటమే కాదు, ఇద్దరు ఒకే గురువు దగ్గర చిట్కాలు నేర్చుకున్నారు. వీరి గురువు యువరాజ్ సింగ్. అయితే, తాజాగా వీరికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నాయి. ఆస్ట్రేలియా నుంచి వచ్చిన తన ఇద్దరు శిష్యుల ఫొటోలను చూసిన యువరాజ్ సింగ్ కోపంగా ఉన్నాడు. భారత జట్టు ప్రస్తుతం టీ20 సిరీస్ కోసం ఆస్ట్రేలియాలో పర్యటిస్తోంది. ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ప్రస్తుతం 1-1తో సమంగా ఉంది. నాల్గవ టీ20 నవంబర్ 6న గోల్డ్ కోస్ట్‌లో జరగనుంది. కానీ దానికి ముందు, అభిషేక్, శుభ్‌మాన్ సముద్రాన్ని ఆస్వాదించడానికి గోల్డ్ కోస్ట్‌కు వెళ్లారు. వారు బీచ్‌లో సరదాగా గడపడమే కాకుండా సముద్రంలోకి చొక్కా లేకుండా కూడా వెళ్లారు. అభిషేక్ శర్మ శుభ్‌మాన్ గిల్‌తో బీచ్‌లో సరదాగా గడిపిన ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసినప్పుడు, యువరాజ్ సింగ్ కోపంగా ఉన్నాడు. అభిషేక్ పోస్ట్‌పై వ్యాఖ్యానిస్తూ, అతను పంజాబీలో "జుటి లావన్ దోనా దే" అని రాసుకొచ్చాడు. అంటే, "నేను మీ ఇద్దరినీ నా బూట్లతో కొడతాను" అంటూ ఫైర్ అయ్యాడు. యువరాజ్ సింగ్ తన శిష్యులను సరదాగా షూలతో కొడతానంటూ కామెంట్ చేశాడు. అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ ఇద్దరూ జట్టులో స్టార్ బ్యాటర్స్. ఆస్ట్రేలియాతో జరిగిన టీ20 సిరీస్‌లో ఇన్నింగ్స్‌ను ప్రారంభించే బాధ్యత వారిపై ఉంది. సిరీస్‌లోని మొదటి మూడు టీ20లలో, అభిషేక్ శర్మ ఒక మ్యాచ్‌లో అర్ధ సెంచరీ సాధించాడు. మరోవైపు శుభ్‌మన్ గిల్ అంతగా రాణించలేదు. టీ20 సిరీస్ గెలవాలంటే భారత్ చివరి రెండు మ్యాచ్‌ల్లోనూ గెలవాలి. ఆతిథ్య ఆస్ట్రేలియా జట్టుకు కూడా ఇదే లక్ష్యం అవుతుంది. ఒక గురువుగా, యువరాజ్ సింగ్ కూడా తన శిష్యుడు సరదాగా గడపాలని కోరుకుంటాడు.

# తిరిగి టీంలోకి రిషబ్ పంత్

### దక్షిణాఫ్రికాతో టెస్ట్ జట్టు ప్రకటన



దక్షిణాఫ్రికాతో జరిగే టెస్ట్ సిరీస్ కోసం టీమ్ ఇండియాను ప్రకటించింది. రిషబ్ పంత్ తిరిగి జట్టుకు వైస్ కెప్టెన్‌గా వచ్చాడు. 2025-27 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సైకిల్‌లో భారత్ ఆడుతున్న మూడో టెస్ట్ సిరీస్ ఇది. బుధవారం నాడు ప్రెస్ రిలీజ్ విడుదల చేస్తూ బీసీసీఐ జట్టును ప్రకటించింది. నేషనల్ టీమ్‌తో పాటు, బోర్డు దక్షిణాఫ్రికా 'ఎ'తో 3 వన్డే మ్యాచ్‌ల సిరీస్ కోసం ఇండియా 'ఎ' జట్టును కూడా ప్రకటించింది. దీనికి తిలక్ వర్మ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఇంగ్లాండ్ పర్యటనలో నాల్గో టెస్ట్‌లో పంత్‌కు గాయమైంది, ఇందులో అతని కాలి వేలికి ఫ్రాక్చర్ అయింది. ఆ తర్వాత అతను ఆసియా కప్, వెస్టిండీస్‌తో జరిగిన టెస్ట్ సిరీస్ ఆస్ట్రేలియా పర్యటనలకు దూరమయ్యాడు. 100 రోజులకు పైగా తర్వాత అతను తిరిగి వచ్చాడు. ఆకాష్ దీప్ కూడా జట్టులోకి తిరిగి వచ్చాడు. పంత్ రాకతో ఎన్ జగదీశన్ జట్టు నుంచి బయటకు వెళ్లవలసి వచ్చింది. ఫాస్ట్ బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణ స్థానంలో ఆకాష్ దీప్ వచ్చాడు.

దక్షిణాఫ్రికాతో జరిగే టెస్ట్ కోసం భారత్ జట్టు

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వికెట్ కీపర్, వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్, సాయి సుదర్శన్, దేవదత్ పడిక్కల్, ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, జస్ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, నితీష్ కుమార్ రెడ్డి, మహ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్, ఆకాష్ దీప్.

# హర్మన్‌ప్రీత్‌కు అరుదైన గౌరవం



వరల్డ్‌కప్ విన్నింగ్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌కు అరుదైన గౌరవం దక్కనుంది. జైపూర్ వ్యాక్స్ మ్యూజియంలో ఆమె మైనపు విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఇటీవల భారత మహిళల జట్టుకు వన్డే వరల్డ్?కప్ అందించిన తొలి కెప్టెన్?గా హర్మన్ చరిత్రలోకెక్కింది. దీంతో ఆమె గౌరవార్థం ఈ విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు జైపూర్ వ్యాక్స్ మ్యూజియం వ్యవస్థాపకులు అనూప్ శ్రీవాస్తవ తెలిపారు. టీమ్‌ఇండియా వరల్డ్?కప్ విజయానికి ఈ విగ్రహాన్ని అంకితం ఇవ్వనున్నట్లు శ్రీవాస్తవ పేర్కొన్నారు. 'భారత మహిళల క్రికెట్ జట్టుకు వరల్డ్?కప్ అందించిన కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ మైనపు విగ్రహాన్ని జైపూర్ వ్యాక్స్ మ్యూజియంలో ఏర్పాటు చేయనున్నాం. ఈ విగ్రహాన్ని మహిళల ప్రపంచకప్ విజయానికి అంకితం ఇస్తాం. ఆమె క్రికెట్?కు సేవలు అందించడమే కాదు, ఈ గెలుపుతో మహిళా సాధికారతకు తోడ్పడింది. మేం ప్రముఖ వ్యక్తులను మాత్రమే కాదు, హర్మన్?లా భవిష్యత్? తరానికి స్ఫూర్తినిచ్చే వాళ్ల విగ్రహాలు కూడా పెడతాం. అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ఈ విగ్రహాన్ని ఆవిష్కరిస్తుంది' అని శ్రీవాస్తవ తెలిపారు. దీంతో జైపూర్‌లోని నహర్‌గఢ్ కోటలో ఉన్న ఈ మ్యూజియంతో మార్చి 8, 2026న అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు హర్మన్ మైనపు విగ్రహం ఆవిష్కరించనున్నారు. కాగా, ఈ మ్యూజియంలో ఇప్పటికే ఎంఎస్ ధోని, సచిన్ తెందుల్కర్, విరాట్ కోహ్లీ వంటి దిగ్గజ క్రికెటర్ల మైనపు విగ్రహాలు ఉన్నాయి. తాజా విగ్రహంతో, ప్రపంచ కప్ విజేతలు ధోనీ, హర్మన్? ఇద్దరు కెప్టెన్ల విగ్రహాలు ఉండనున్నాయి. వీటితోపాటు ఇదే మ్యూజియం కల్పనా చావ్లా, సైనా నెహ్వాల్, మదర్ థెరిసా, రాజమాత గాయత్రి దేవి, హాది రాణి వంటి మహిళా విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఇక ఈ లిస్ట్?లో హర్మన్‌ప్రీత్ కౌర్ చేరనుంది. 2025 వరల్డ్?కప్ ఫైనల్?లో సౌతాఫ్రికాపై భారత్ 52 పరుగుల తేడాతో నెగ్గి ఛాంపియన్?గా నిలిచింది. 52ఏళ్ల వరల్డ్?కప్ హిస్టరీలో భారత్? ట్రోఫీని అందుకోవడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ వరల్డ్?కప్ టోర్నమెంట్?లో హర్మన్ తన కెప్టెన్సీ స్కిల్స్?తో ఆకట్టుకుంది. ప్రత్యర్థుల అంచనాలకు అందని వ్యూహాలతో దెబ్బ తీసింది. ఫైనల్?లో షెఫాలీ వర్మ బౌలింగ్ అందుకు నిదర్శనం. ఈ విషయాన్ని సౌతాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్ట్ కూడా మ్యాచ్ అనంతరం అంగీకరించింది. ఇలాంటి వ్యూహాలతో హర్మన్ తనదైన మార్క్ చూపించి భారత్?ను ఛాంపియన్?గా నిలపడంలో తనవంతు పాత్ర పోషించింది. ఇక భారత్?కు (పురుషుల, మహిళల) వన్డే వరల్డ్?కప్ అందించిన మూడో కెప్టెన్?గా హర్మన్ రికార్డు సాధించింది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609